# ప్రభాత సమాచారం

https: epaper.
prabhathasamacharam.com

ఆదిలాబాద్ Digital Edition

మంచిర్యాల - కొమురం భీం ఆసిఫాబాద్ - నిర్మల్

■ శుక్రవారం | 27 డిసెంబర్ 2024 | ■ 10 పేజీలు




భక్తజన సంద్రమైన బాసర క్షేత్రం

7లో

# కలప తెప్పలు

# అధికారుల కళ్లకు గంతలు



- ■ సరిహద్దుల్లో పుష్పరాజ్‌లు..
- ■ ప్రాణహితను దాటిస్తున్న కలప దొంగలు
- ■ జోరుగా అక్రమ కలప దందా.. యథేచ్ఛగా తరలింపు
- ■ హద్దులు మీరి.. అక్రమ దారిలో పొరుగు రాష్ట్రానికి
- ■ మాఫియాగా ఏర్పడి.. యథేచ్ఛగా కలప దోపిడీ
- ■ ప్రాణహిత నదితీర ప్రాంతంలో అక్రమ దందా
- ■ ప్రాణహిత, జాతీయ రహదారి మార్గంలో కలప రవాణా
- ■ తెప్పల ద్వారా ప్రాణహిత నదిమీదుగా మహారాష్ట్రకు తరలింపు
- ■ కలప అక్రమ రవాణాకు అడ్డాగా ప్రాణహిత తీరం
- ■ దాడులు చేసిన ఫలితం శూన్యం



■ ప్రభాత సమాచారం, ప్రత్యేక ప్రతినిధి

ప్రాణహిత నది మీదుగా టేకు కలప అక్రమ రవాణా జోరుగా సాగుతోంది. స్మగ్లర్లు కలపను తెప్పలుగా మార్చి నది మీదుగా అక్రమంగా తరలిస్తున్నారు. అధికారుల కళ్లు కప్పి మహారాష్ట్ర నుంచి మంచిర్యాల మీదుగా ఇతర జిల్లాలకు తరలించి సొమ్ము చేసుకుంటున్నారు. పొరుగు రాష్ట్రం నుంచి కలప అక్రమ రవాణా తగ్గినట్లు అధికారులు భావిస్తున్నప్పటికీ స్మగర్లు మాత్రం గుట్టు చప్పుడు కాకుండా లక్షల రూపాయల విలువగల కలపను ఎల్లలు దాటిస్తూనే ఉన్నారు. మహారాష్ట్రలోని పలు గ్రామాలకు ప్రాణహిత ఇవతలి వైపున ఉన్న పలు ఊర్లతో రాకపోకలు, వ్యాపారాలు కొనసాగుతున్నాయి. ఇందులో అక్రమంగా చేసే దందాలే అధికంగా ఉన్నాయి. ప్రాణహిత నది సరిహద్దున ఉన్న మహారాష్ట్ర అటవీ ప్రాంతం నుంచి మంచిర్యాల జిల్లాలోని కోటపల్లి, వేమనపల్లి మండలాల్లో వివిధ గ్రామాల మీదుగా జిల్లాలోని పలు ప్రాంతాలతో పాటు పెద్దపల్లి, భూపాలపల్లి జిల్లాలకు కలప అక్రమ రవాణా అవుతోంది. ఆయా మండలాల్లోని పలు గ్రామాలు ప్రాణహిత నదీ తీరానికి సరిహద్దున ఉన్నాయి. నదీ అవతలి వైపు ఉన్న మహారాష్ట్రలోని తేకడ, రేగుంట, గర్కపల్లి, మొట్లగూడెం తదితర ప్రాంతాల నుంచి అక్కడి స్మగర్లు టేకు చెట్లను నరికి దుంగలుగా మలుస్తున్నారు.

---

ముగిసిన జాతీయ స్థాయి

## సాఫ్ట్‌బాల్ పోటీలు

- ■ సాఫ్ట్ బేస్‌బాల్ పోటీల్లో విజేతగా నిలిచిన కేరళ జట్టు..
- ■ క్రీడలను నిత్య జీవితంలో భాగం చేసుకోవాలి
- ■ పోటీల్లో గెలుపొందిన విజేతలకు బహుమతులు అందజేసిన మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



క్రీడలను ప్రతీ ఒక్కరు వారి జీవితంలో భాగం చేసుకోవాలని కలెక్టర్ కుమార్‌దీపక్ అన్నారు. మూడు రోజులుగా పట్టణంలోని తిలక్ మైదానంలో నిర్వహిస్తున్న 9వ జాతీయ సాఫ్ట్ బేస్‌బాల్ చాంపియన్ షిప్ పోటీలు గురువారం ముగిశాయి. విజేతల బహుమతి కార్యక్రమానికి కలెక్టర్ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. క్రీడలు ప్రతీ ఒక్కరికి శారీరకంగా, మానసికంగా ధృడంగా ఉండడానికి దోహదం చేస్తాయన్నారు.

---

అటవీ సంరక్షణలో

## భాగస్వాములు కావాలి

- ■ ఇటిక్యాలపహాడ్ గ్రామంలో ప్లాంటేషన్‌ను పరిశీలించిన పీసీసీఎఫ్ సువర్ణ

మండలంలోని ఇటిక్యాల పహాడ్ గ్రామాన్ని తెలంగాణ పీసీసీఎఫ్ (ప్రిన్సిపల్ చీఫ్ కన్జర్వేటర్ ఆఫ్‌ఫారెస్ట్) చీఫ్ సువర్ణ బుధవారం సందర్శించారు. అటవీ ప్రాంతంలో కంపా (కంపె న్సేటరీ అఫోరెస్టేషన్ ఫండ్ మేనేజ్‌మెంట్‌అండ్ ప్లానింగ్ అథారిటీ) నిధులతో ఏర్పాటు చేసిన నర్సరీని పరిశీలించారు.



---



వివరాలు 10లో

సిర్పూర్ (టి) సరిహద్దులో..

## పెద్దపులి సంచారం

సిర్పూర్ (టి) మండలంలోని మహారాష్ట్ర సరిహద్దు ప్రాంతం అమృత్‌గూడ గ్రామ సమీ పంలోని ప్రధాన రహదారిపై గురువారం పెద్దపులి కలకలం సృష్టించింది. పంట పొలాల నుంచి ఒక్కసారిగా ప్రధాన రహదారిపైకి రావడంతో వాహనదారులు భయాందోళనకు గురయ్యారు. సమీపంలో వ్యవసాయ పనులు చేసుకుంటున్న కూలీలు పెద్దపులి కదలికలు ఉన్నది నిజమేనన్నారు. మరికొంతమంది యువకులు పులి చిత్రాలు ఫోన్‌లో చిత్రీకరించారు. దీంతో ఇక్కడి రైతులు భయాందోళన గురవుతున్నారు.

---

చివరి ఆయకట్టుకూ..

## సాగునీరు అందిస్తాం

- ● ఆయకట్టు రైతులు ఎవరూ ఆందోళన చెందొద్దు..
- ● నీటి సరఫరాపై ఇరిగేషన్ అధికారులతో ముఖాముఖి
- ● ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్



వివరాలు 10లో

---

ఆందోళన బాటలోనే..

## సమగ్ర శిక్షా అభియాన్ ఉద్యోగులు



ఉద్ధృత మవుతున్న ఉద్యోగుల పోరుబాట



### ఆందోళన బాటలోనే
# సమగ్ర శిక్షా అభియాన్ ఉద్యోగులు

**ఇంద్రవెల్లి, డిసెంబర్ 26 (ప్రభాత సమాచారం)**
సమగ్ర శిక్ష ఉద్యోగుల న్యాయమైన సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ తుడుందెబ్బ ఆధ్వర్యంలో ఇంద్రవెల్లి మండలం ముత్తునూరు నుంచి అమరవీరుల స్థూపం రగల్ జెండా ఇంద్రవెల్లి వరకు మహా పాదయాత్ర నిర్వహించారు. అమర వీరుల స్థూపం చేరుకొని అమరవీరులకు గురువారం నివాళులు అర్పించారు. సమగ్ర శిక్ష ఉద్యోగులు రాష్ట్ర వ్యాప్తంగా సమ్మె చేస్తున్న నేపథ్యంలో విద్యావ్యవస్థ పూర్తిగా కుంటుపడిపోయిందన్నారు. ఈ సందర్భంగా ఆదివాసి హక్కుల పోరాట సమితి తుడుందెబ్బ రాష్ట్ర కో కన్వీనర్ గోడం గణేష్ మాట్లాడుతూ తెలంగాణ సమగ్ర శిక్ష ఉద్యోగులు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా సమ్మె చేస్తున్న నేపథ్యంలో విద్యా వ్యవస్థ పూర్తిగా కుంటు పడి పోయిందని అన్నారు. తెలంగాణ సమగ్ర శిక్ష ఉద్యోగుల న్యాయమైన డిమాండ్ల ను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించి పరిష్కరించాలని డిమాండ్ చేశారు. గత ఏడాది సెప్టెంబర్ 13న వరంగల్ ధర్నా పాయింట్‌లో చేసిన వాగ్దానాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిలుపుకోవాలని తుడుం దెబ్బ తరుపున విజ్ఞప్తి చేస్తున్నామన్నారు.సమగ్ర శిక్ష ఉద్యోగుల న్యాయమైన డిమాండ్లను వేంటనే పరిష్కరించి ఎస్‌టి, ఎస్‌సి, బిసి, మైనారిటీ ఓ బిసి, విద్యార్థిని విద్యార్థులను ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు. లేనియెడల తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా దశాల వారిగా విద్యార్థిని విద్యార్థుల తల్లిదండ్రులతో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు పేందుర్ దాదిరావు,జిల్లా ప్రధాన కార్యదర్శి వెట్టి మనోజ్,గేడం భారత్,మహిళా సంఘం జిల్లా అధ్యక్షురాలు గోడం రేణుక,జిల్లా ఉపాధ్యక్షురాలు, ఉయిక ఇంద్ర, సోయం లలితా బాయి నాయకులు ఆత్రం భుజంగరావు, పుర్క చిత్రు, జున్నక్ భారత్,దుర్వా జుగది రావు,తొడసం ప్రకాష్, పుస్నాక్ నాగోరావు, సోయం మురారి, కుమ్రా గోవిందు రావు, ఆదివాసి నాయకులు, సమగ్ర శిక్ష ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా బాక్సింగ్ డే వేడుకలు



**కాగజ్‌నగర్, డిసెంబర్ 26 (ప్రభాత సమాచారం)**
కాగజ్‌నగర్ పట్టణంలోని సర్ సిల్క్‌ఎఫ్ కాలనీలో ముత్తు మెమోరియల్ బాక్సింగ్ క్లబ్ ఆధ్వర్యంలో గురువారం బాక్సింగ్ డే సెలబ్రేషన్స్ ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కాగజ్‌నగర్ టౌన్ సిఐ రాజేంద్రప్రసాద్ హాజరయ్యారు. ఇటీవల జరిగిన బాక్సింగ్ పోటీలలో పాల్గొని విజేతలుగా నిలిచిన బాక్సర్‌లకు సీఐ చేతుల మీదగా బహుమతులను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బాక్సింగ్ నేర్చుకోవడం వలన శరీర దారుఢ్యంతో పాటు ఆత్మస్థైర్యం పెరిగి మనోనిబ్బరం, మానసికంగా ఉత్సాహంగా ఉంటారని అన్నారు. అనంతరం ముత్తు బాక్సింగ్ క్లబ్ అధ్యక్షులు వేముర్ల మధు, సభ్యులు సీఐని సన్మానించారు. ఈ కార్యక్రమంలో కొమురంభీం ఆసిఫాబాద్ జిల్లా బాక్సింగ్ అసోసియేషన్ చైర్మన్ శివకుమార్ నాయర్, ప్రధాన కార్యదర్శి మధురై శేఖర్ మాస్టర్, కోశాధికారి రమాకాంత్ యాదవ్, ఉపాధ్యక్షుడు జయేందర్, ప్రొఫెసర్ మిస్ వాలెంటెనా, జాకీర్, కౌన్సిలర్ లలిత్, క్రీడాకారుడు జిబ్బి బాయి, చెట్టి వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## గల్ఫ్ కార్మికుల ఆర్థిక సహాయం

**పొన్కల్(జన్నారం),డిసెంబర్ 26(ప్రభాత సమాచారం)**
జన్నారం మండలం రాంపూర్ గ్రామంలో నిరుపేద బిడ్డ విహహానికి గురువారం గల్ఫ్ కార్మికులు ఆర్థిక సహాయం అందచేశారు. ఆ కుటుంబానికి వివాహ ఖర్చుల కోసం రూ. 5000 ఆర్థిక సహాయం వారు అందించారు. కార్యక్రమంలో గ్రామ కమిటీ అధ్యక్షులు లింగాల వెంకటేష్, గజ్జెలి ఇజ్రాయెల్, వెంకటేష్, శ్రావణ్, రత్నం క్రిష్ణ, అల్లునూరి భర్గవ్ పాల్గొన్నారు.



# మౌలిక సదుపాయాలు కల్పించడమే లక్ష్యం

### ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్



**ఉట్నూర్, డిసెంబర్ 26 (ప్రభాత సమాచారం)**
గ్రామాల్లో నెలకొన్న సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం దశల వారిగా పరిష్కరిస్తోందని ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ పేర్కొన్నారు. గురువారం ఉట్నూర్ మండలంలోని వేణునగర్ కాలనీలో రూ. 34 లక్షలతో, అదే విధంగా లక్కారం గ్రామంలో రూ. 20 లక్షల నిధులతో సీసీ రోడ్డు, డ్రైనేజీ పనులకు భూమి పూజ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ. ప్రజా సంక్షేమమే ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వం అహర్నిశలు కృషి చేస్తోందన్నారు. గ్రామాల రూపు రేఖలను మార్చడానికి ప్రభుత్వం ముందడుగు వేసిందని, సమస్యలు ఉన్న ప్రతి చోట అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టడం జరుగుతోందని తెలిపారు. గ్రామీణ ప్రాంతాలలో అన్ని రకాల మౌలిక సదుపాయాలను కల్పించడమే లక్ష్యంగా ప్రజా ప్రభుత్వం అభివృద్ధికి బాటలు వేస్తుందన్నారు. పేదల సంక్షేమమే రాష్ట్ర ప్రభుత్వ ధ్యేయమన్నారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# ధ్వజస్థంభ ప్రతిష్టాపన వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్సీ, ఎమ్మెల్యే





**కాగజ్‌నగర్, డిసెంబర్ 26 (ప్రభాత సమాచారం)**
కాగజ్‌నగర్ పట్టణం ఎస్పీఎం న్యూ కాలనీలోని అయ్యప్ప స్వామి మందిరంలో గురువారం జరిగిన అయ్యప్ప స్వామి దేవాలయ ధ్వజస్థంభ ప్రతిష్టాపన మహోత్సవంలో ఎమ్మెల్యే పాల్వాయి హరీష్ బాబు, ఉమ్మడి జిల్లా ఎమ్మెల్సీ దండే విఠల్ పాల్గొని స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ వారు ఎమ్మెల్యే, ఎమ్మెల్సీలను సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీ చైర్మన్ సిడం గణపతి శరత్ ముదిరాజ్ గజ్జల సురేష్ కలికోట రమణయ్య రాణా ప్రతాప్ సింగ్ రవి కుమార్, తదితరులు పాల్గొన్నారు.

### ప్రెస్ క్లబ్ భవనం కోసం
# ఎమ్మెల్సీకి జర్నలిస్టుల వినతి



**కాగజ్‌నగర్, డిసెంబర్ 26 (ప్రభాత సమాచారం)**
కాగజ్‌నగర్ పట్టణంలో ప్రెస్ క్లబ్ భవనం లేక ప్రెస్ మీట్‌ల కోసం ఇబ్బందులు ఎదుర్కొంటున్న ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా విలేకరుల సమస్యను పరిష్కరించేందుకు విలేకరు ఉమ్మడి జిల్లా ఎమ్మెల్సీ దండే విఠల్‌ను కలిశారు. ఈ సందర్భంగా కాగజ్‌నగర్ పట్టణంలో ప్రెస్‌క్లబ్ క్లబ్ భవన నిర్మాణం కోసం వినతి పత్రం అందజేశారు. విలేకరుల సమావేశం నిర్వహించేందుకు భవనం లేకపోవడంతో ఇబ్బందులు పడుతున్నట్లు ఆయన దృష్టికి తీసుకువచ్చారు. దీనికి సానుకూలంగా స్పందిం చిన ఆయన భవన నిర్మాణానికి తన కృషి చేస్తానని హామీ ఇచ్చారు. వినతి పత్రం సమర్పించిన వారిలో ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు రతన్, సతీష్, అహ్మద్ పాషా, వెంకన్న ఉన్నారు.



## మెరుగైన వైద్య సేవలు అందించాలి

### ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్..

**ఖానాపూర్, డిసెంబర్ 26 (ప్రభాత సమాచారం)**
పేద ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని ఖానాపూర్ నియోజవర్గ శాసనసభ్యులు వెడ్మ బొజ్జు పటేల్ అన్నారు. గురువారం ఖానాపూర్ పట్టణ కేంద్రంలోని విద్యానగర్ కాలనీలో నూతనంగా ఏర్పాటు చేసిన సూర్య ఈఎన్టీ ప్రవేటు ఆసుపత్రిని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ. గ్రామీణ ప్రాంత ప్రజలకు మెరుగైన వైద్య సేవలను అందించాలని సూచించారు. మానవీయ కోణంలో ఆలోచిస్తూ..నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండి మంచి సేవలందించాలని పేర్కొన్నారు.మానవ సేవయే మాధవ సేవ అని అన్నారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## ఘనంగా వీర్ బాల్ దివాస్



**నిర్మల్, డిసెంబర్ 26 (ప్రభాత సమాచారం)**
నిర్మల్ జిల్లా కేంద్రంలో బీజేపీ నాయకులు గురువారం వీర్ బాల్ దివాస్ ను ఘనంగా నిర్వహించారు. జిల్లా అధ్యక్షుడు అంజికుమార్ రెడ్డి మాట్లాడుతూ.. సిక్కుల గురువైన గురు గోవింద్ సింగ్ కుమారులు జోరావర్ సింగ్, పతే సింగ్ ధైర్యసాహసాలు, త్యాగాలకు గుర్తుగా డిసెంబర్ 26న వీర్ బాల్ దివాస్ జరుపు కుంటారన్నారు. కార్యక్రమంలోజిల్లా ప్రధాన కార్యదర్శి పాల్గొన్నారు.

## భైంసా మార్కెట్‌లో పత్తి ధరలు

**భైంసా, డిసెంబర్ 26 (ప్రభాత సమాచారం)**
భైంసా మార్కెట్‌లో పత్తి కొనుగోళ్లు సజావుగా సాగుతున్నాయి. గురువారం సీసీఐ పత్తి ధర రూ. 7,471గా, ప్రైవేటు పత్తి ధర రూ. 7,000 ఉన్నట్లు వ్యవసాయ మార్కెట్ కమిటీ అధికారులు తెలిపారు.

# ఉద్ధృతమవుతున్న సమగ్ర శిక్ష ఉద్యోగుల పోరుబాట

**సమగ్ర శిక్ష ఉద్యోగుల బిక్షాటన - 17 రోజులకు చేరుకున్న సమ్మె - ప్రత్యామ్నాయ ఏర్పాట్లకు ప్రభుత్వం కసరత్తు**








**నిర్మల్, డిసెంబర్ 26 (ప్రభాత సమాచారం)**
ప్రభుత్వం ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీని నిలబెట్టుకొని తమ న్యాయమైన సమస్యలు వెంటనే పరిష్కరించాలంటూ విద్యాశాఖలో పనిచేస్తున్న సమగ్ర శిక్ష ఉద్యోగులు నిరసనలతో రోడ్డు పైకి వచ్చారు. ప్రభుత్వం స్పందించి పరిష్కరించకపోవడంతో కొనసాగుతున్న సమగ్ర శిక్ష ఉద్యోగుల సమ్మె కాస్త గురువారంతో 17 రోజులకు చేరుకుంది. అయినా రాష్ట్ర ప్రభుత్వ పెద్దలు తమకు పట్టనట్లుగా వీరి సమ్మెకు స్పందించకుండా మొద్దు నిద్రలో ఉన్నారు. స్పందించకపోగా వీరికి బదులుగా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయడానికి తెర లేపింది .ఇప్పటికే కేజీబీవీ పాఠశాలల్లోనైతే, ప్రభుత్వ పాఠశాలలో పనిచేసే ఉపాధ్యాయులను టెంపరరీగా నియమించేసింది. విద్యార్థులు నష్టపోకుండా వెంటనే ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని విద్యాశాఖ ఉన్నతాధికారులు, జిల్లా విద్యాశాఖ అధికారులకు హుకుం జారీ చేసింది. దీంతో సమగ్ర శిక్ష ఉద్యోగులు తమ సమ్మెను మరింత ఉధృతం చేయాలని నిశ్చయించినట్లు తెలిసింది. నిర్మల్‌లోని ఆర్డిఓ కార్యాలయం ఎదుట నిర్వహిస్తున్న సమగ్ర ఉద్యోగుల సమ్మె గురువారం వినూత్న రీతిలో కొనసాగింది .తమ సమస్యలు పట్టించుకోకపోవడంతో తమకు బిచ్చం ఎత్తుకోవడం తప్ప మరే మార్గం లేదంటూ చేతిలో బిచ్చం గిన్నెను పట్టుకొని అడుక్కుంటూ తమ వినూత్న నిరసనను చూపించారు. ఈ సందర్భంగా సమగ్ర శిక్ష ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు గంగాధర్ 'ప్రభాత సమాచారం'తో మాట్లాడుతూ ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి తమను క్రమబద్ధీకరించాలని వేడుకున్నారు. కేజీబీవీ, అర్బన్ రెసిడెన్షియల్ పాఠశాలలో విద్యార్థుల బోధన స్తంభించినప్పటికీ ప్రభుత్వానికి చీమకుట్టినట్లయినా లేదని ఆవేదన వ్యక్తం చేశారు. దాదాపు 20 సంవత్సరాల నుండి తాము సమగ్ర శిక్షలో పనిచేస్తున్నామని తక్షణమే విద్యా శాఖలో విలీనం చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలుపరచాలన్నారు. లేనట్లయితే సమ్మెను మరింత ఉధృతం చేస్తా మని ఆయన హెచ్చరించారు. గురువారం చేపట్టిన వినూత్న భిక్షాటన కార్యక్రమంలో ఆ సంఘం నాయకులు రాజా రత్నం, నవోత్, నరసయ్య, నాగజ్యోతి, హరీష్, ఫిరోజ్, సాగర్, అస్మత్, గంగాధర్, పోచయ్య, తిరుమల, గోదావరి, సౌజన్య, సునీత, పోసాని, లక్ష్మణ్, భోజన్న, సుమతి, శ్రీనివాస్, వీణ పాల్గొన్నారు.



## ఆదివాసీల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా

**ఆదివాసీలతో సమావేశమైన మాజీ ఎమ్మెల్యే కోనప్ప..**

**బెజ్జూర్, డిసెంబర్ 26 (ప్రభాత సమాచారం)**
బెజ్జూరు మండల కేంద్రంలోని గిరిజన ఆదివాసీ భవనంలో గురువారం ఆదివాసీ సంఘం నాయకులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా వారి సమస్యలను మాజీ ఎమ్మెల్యే కోనేరు కోనప్ప సమక్షంలో విన్నవించారు. అనంతరం మాజీ ఎమ్మెల్యే కోనేరు కోనప్ప వారి యొక్క సమస్యలపై సానుకూలంగా స్పందించారు. ఈ కార్యక్రమంలో మండల గిరిజన ఆదివాసీ నాయకులు సిడెం సకారం,కొరెత్త తిరుపతి,ఎనుక శంకరయ్య,తొర్రెం బానయ్య,ఏలాది శేఖర్,పోల్క వెంకటేష్,ఎనుక అమృత,పోర్శెట్టి శ్రీదేవి, మరియు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఉచిత కంటి వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలి



**కాగజ్‌నగర్, డిసెంబర్ 26 (ప్రభాత సమాచారం)**
కాగజ్‌నగర్ కిమ్స్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్‌లో కొత్తపల్లి వెంకటలక్ష్మి-చంద్రయ్య మెమోరియల్ సర్వీస్ సొసైటీ వారి ఆధర్వంలో ప్రతీ మంగళవారం నిర్వహించే ఉచిత కంటి వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని డా.కొత్తపల్లి శ్రీనివాస్ కోరారు. గురువారం నిర్వహించిన వైద్య శిబిరంలో 11 మందిని ఆపరేషన్ కోసం బెల్లంపల్లి లయన్స్ ఆస్పత్రికి పంపించినట్లు తెలిపారు. కార్యక్రమంలో అరుణ్ లోయ, గోపి పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే చొరవతో తీరిన కష్టాలు



**బోథ్, డిసెంబర్ 26 (ప్రభాత సమాచారం)**
బోథ్ మండలంలోని దేవులనాయక్ తండా గ్రామ పంచాయతీలోని మూడు గ్రామలల్లో ఐమాక్స్ లైట్స్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ చోరవతో గురువారం ఆయా గ్రామాల గ్రామస్తులు ప్రత్యేక పూజలు నిర్వహించి లైట్స్‌లను ప్రారంభించారు. ఈ సందర్భంగా గ్రామస్థులు మాట్లాడుతూ ఎమ్మెల్యేఇచ్చిన హామీ నెరవేర్చుతూ ఐమాక్స్ లైట్లు ఏర్పాటు చేయడంపై హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## బేలలో పత్తి రైతుల రాస్తారోకో..

**బేల, డిసెంబర్ 26 (ప్రభాత సమాచారం)**
బేల మండలం ఆశాపుర జిన్నింగ్‌లో సీసీఐ ఆధ్వర్యంలో పత్తి కొనుగోళ్లు నిర్ణయించిన ధర కంటే బేలలో రూ. 50లు తగ్గించడంపై రైతులు అభ్యంతరం చేస్తూ అంతరాష్ట్ర రహదారిపై బైఠాయించి గురువారం నిరసన వ్యక్తం చేశారు. భారీగా ట్రాఫిక్ జాం కావడంతో పోలీసులు సముదాయించే ప్రయత్నం చేసినా రైతులు వినిపించుకోలేదు. అధికారులు ఉన్న ధరనే ఇస్తానని చెప్పడంతో రైతులు ఆందోళన విరమించారు.

# అమరుల స్మరణ మన కర్తవ్యం

**గురుద్వారాలో వీర్ బాల్ దివస్**



**కాగజ్‌నగర్, డిసెంబర్ 26 (ప్రభాత సమాచారం)**
కాగజ్‌నగర్ పట్టణంలోని గురుద్వార్ మందిరంలో భారతీయ జనతా రాష్ట్ర పార్టీ పిలుపు మేరకు జిల్లా అధ్యక్షులు కొత్తపల్లి శ్రీనివాస్ శ్రీనివాస్ ఆధ్వర్యంలో వీరు బాల్ దివస్ కార్యక్రమాన్ని నిర్వహించి ప్రతేక పూజలు చేసి అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి జిల్లా అధ్యక్షులు మాట్లాడుతూ భారత దేశ ప్రధాని నరేంద్ర మోడీ విర్ బల్ దివస్ కార్యక్రమాన్ని దేశవ్యాప్తంగా నిర్వహించాలని వీరి త్యాగాల గురించి నేటి తరానికి తెలిసేలా కార్యక్రమాలు నిర్వహించాలని పిలుపునిచ్చారు. మతోన్మాదులకు తలవంచ కుండా గురువుల మాట తప్పకుండా ధర్మాన్ని వీడకుండా ముక్కుపచ్చలారని వయస్సులో ధైర్య సాహసాలు కనబరచి ధర్మం కోసం ప్రాణ త్యాగం చేసిన వీరరులు మొఘలులు తమ మతాన్ని మార్చేందుకు ఎన్ని హింసలు పెట్టినా తన గురువుల బోధనలు మరవకుండా మృత్యువంటే భయం లేకుండా తమ ధర్మాన్ని వీడకుండా ప్రాణాలను త్యాగం చేసిన వీర బాలురు.. మన షాహిబ్జాదెల త్యాగాలు నేటి తరానికి గుర్తుండిపోతాయని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మత గురువులకు బిజెపి కార్యకర్తలకు ప్రతి ఒక్కరి పేరు పరిపాలన ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు కార్యకర్తలు మత గురువులు కుల పెద్దలు తదితరుల పాల్గొన్నారు.

# సమాజ చైతన్యం కోసం పనిచేయాలి



**ఆదిలాబాద్, డిసెంబర్ 26 (ప్రభాత సమాచారం)**
రాజ్యాంగం కల్పించిన అణగారిన వర్గాల హక్కుల కోసం సమాజ చైతన్యం కోసం క్షేత్రస్థాయిలో పనిచేయాలని అంబేద్కర్ సంఘాల ఐక్య పోరాట సమితి జిల్లా అధ్యక్షులు అల్లూరి భూమన్న అన్నారు. గురువారం పట్టణంలోని అంబేద్కర్ భవనంలోని జిల్లా కార్యవర్గ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో అంబేద్కర్ వాదం మీద రాజ్యాంగం మీద జరుగుతున్నటువంటి దాడులు ఖండించారు. అనగారిన వర్గాల కోసం డాక్టర్ భీమ్రావు అంబేద్కర్ రాజ్యాంగ పితా భారతరత్న బాబా సాహెబ్ చేసినటువంటి సేవల్ని కొనియాడరు. రాబోయే రోజులలో అంబేద్కర్ సంఘాల ఐక్య పోరాట సమితి ఒక బలమైన సంఘంగా ఎదగడానికి ప్రజాస్వామ్యుతంగా దేశ ప్రజాస్వామ్యంలో రాజ్యాంగం పాత్రపై తీర్మానం చేశామన్నారు. సమావేశంలో వర్కింగ్ ప్రెసిడెంట్‌నవీన్, ప్రధాన కార్యదర్శి నగేష్, శోబతాయి, ప్రశాంత్, దయాకర్, గణేష్, కుమ్మరి సత్యనారాయణ, సూరం రాహుల్, సూరం భూమన్న, మైస విటల్, ఉషన్న, బెర శ్రీనివాస్ ఉన్నారు.

## రాష్ట్రస్థాయి సిఎం కప్ పోటీలకు వెళ్లిన నిర్మల్ క్రీడాకారులు



**నిర్మల్, డిసెంబర్ 26 (ప్రభాత సమాచారం)**
రాష్ట్ర స్థాయి సీఎం కప్ 2024 క్రీడా పోటీలలో పాల్గొనడానికి ప్రథమ స్థానంలో నిలిచిన జిల్లా క్రీడాకారులు ఎన్టీఆర్ మిని స్టేడియం నుండి హైదారాబాద్, హనుమకొండలో నిర్వహించే క్రీడా పోటీలకు వెళ్లారు. ఈ బస్సులను జిల్లా యువజన, క్రీడల అధికారి బి.శ్రీకాంత్ రెడ్డి జెండా ఊపి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పేటా సెక్రెటరీ భోజన్న, యస్.జి.ఎఫ్ సెక్రటరీ రవీందర్ గౌడ్, పీడిలు భూమన్న, శ్రీనివాస్, అంబాజీ, ప్రేమలత, అన్నపూర్ణ పీఈటీలుక్రీడాకారులు, తల్లిదండ్రులు, పాల్గొన్నారు.



## నేడు ఉచిత కంటి పరీక్షలు

**నిర్మల్, డిసెంబర్ 26 (ప్రభాత సమాచారం)**
నిర్మల్‌లోని విశ్రాంత ఉద్యోగుల సంఘ భవనంలో పెన్షనర్లకు అలాగే వారి కుటుంబ సభ్యులకు 27న, ఉచిత కంటి పరీక్షలు నిర్వహిస్తారని జిల్లా పెన్షనర్ల సంఘం అధ్యక్షులు ఎం.సి.లింగన్న తెలిపారు. అవసరమైన వారికి హైదరాబాద్ లోని గ్లోబల్ సూపర్ స్పెషాలిటీ కంటి ఆసుపత్రి హైదరాబాద్ వారిచే పరీక్షలతో పాటు ఆపరేషన్లు సైతం చేస్తారని ఆయన తెలిపారు. ఈ అవకాశాన్ని పెన్షనర్లు సద్వినియోగం చేసుకోవాలని లింగన్న కోరారు.



### ఉయిక సంజీవ్ కుమార్తె చదువు కోసం

# రూ. 50వేలు ఆర్థిక సహాయం

### అండగా నిలిచిన ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్...

**ఉట్నూర్, డిసెంబర్ 26 (ప్రభాత సమాచారం)**
దివంగత ఆదివాసీ ఉద్యమ నాయకుడు ఉయిక సంజీవ్ కుమార్తే చదువుల నిమిత్తం ఆర్థిక సహాయంగా రూ. 50 వేలను ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ గురువారం అందజేశారు. ఉయిక సంజీవ్ ఇటీవల అనారోగ్యంతో మరణించారు. ఆయన కుటుంబ ఆర్థిక పరిస్థితులు అంతంతా మాత్రంగానే ఉండడంతో అయన కుమార్తె చదువు కొనసాగించలేదని భావించిన ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ అమ్మాయి చదువుకు కావాల్సిన ఆర్థిక సహాయం అందింస్తానని మాట ఇచ్చారు. ఇచ్చిన మాట ప్రకారం గురువారం రూ.50వేలు ఆర్థిక సహాయం అందించారు. కష్టపడి చదుకోని ఉన్నత స్థాయికి ఎదిగి తల్లి దండ్రుల పేరు నిలబెట్టాలని అమ్మాయికి సూచించారు. అన్ని విషయాల్లో తాను అండగా ఉంటానని అధైర్య పడొద్దన్నారు.

### ఇటిక్యాలపహాడ్ గ్రామాన్ని

# సందర్శించిన పీసీసీఎఫ్





**బెజ్జూర్, డిసెంబర్ 26 (ప్రభాత సమాచారం)**
మండలంలోని ఇటిక్యాలపహాడ్ గ్రామాన్ని తెలంగాణ పీసీసీఎఫ్ (ప్రిన్సిపల్ చీఫ్ కన్జర్వేటర్ ఆఫ్ఫారెస్ట్) చీఫ్ సువర్ణ బుధవారం సందర్శిం చారు. అటవీప్రాంతంలో కంపా (కంపెన్సేటరీ అఫోరెస్టేషన్ ఫండ్ మేనేజ్‌మెంట్ అండ్ ప్లానింగ్ అథారిటీ) నిధులతో ఏర్పాటు చేసిన నర్సరీని పరిశీలించారు. ఈ సందర్భంగా ఎన్ని ఎకరాల్లో, ఎంత విస్తీర్ణంలో మొక్కలను పెంచారని ఎఫ్ఆర్వో ఎక్బాల్ హుస్సేన్‌ను అడిగితెలుసుకున్నారు. మ్యాప్‌ద్వారా పులుల కారిడార్, తడోబా రహదారులను వివరించారు. కాగ జ్‌నగర్ డివిజన్‌లో ఇటీవల పులిదాడిలో మృతిచెందిన లక్ష్మితోపాటు సిర్పూర్(టి)కిచెందిన రౌతుసురేష్, మహా రాష్ట్రలోని అమృత్‌గూడలో లాలుబాయి మృతిచెందగా సంఘటన వివరాలను అడిగితెలుసుకున్నారు. అనంతరం ఇటిక్యాల పహాడ్ గ్రామస్థులకు దుప్పట్లు పంపిణీచేశారు. ఆమెవెంట ఎఫ్‌డీడీటీ శాంతారాం, ఎఫ్‌డీవో నీరజ్‌కుమార్ టిబ్రెవాల్, ఎఫ్‌డీవో వినయ్ కుమార్‌సాహు, ఎఫ్ఆర్వో ఎక్బాల్‌హుస్సేన్, డిప్యూటీరేంజ్ అధికారి శ్రీధర్, ఎఫ్ఎస్ వో మోహన్, నరేష్, తదితరులు ఉన్నారు.

### కుచులపూర్ గ్రామంలో

# హైమాస్ లైట్లు ఏర్పాటు



**తలమడుగు, డిసెంబర్ 26 (ప్రభాత సమాచారం)**
తలమడుగు మండలంలోని కుచులపూర్ గ్రామంలో హైమాస్ లైట్లు ఏర్పాటు చేయాలని బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్‌కు ఇటీవల గ్రామస్తులు విన్నవించారు. దీంతో ఎమ్మెల్యే స్పందించి గ్రామంలో 5 హైమాస్ లైట్లు ఏర్పాటు చేశారు. వాటిని గురువారం గ్రామస్తులు ప్రారంభించారు. గ్రామంలో లైట్లు లేక పోవడంతో రాత్రి సమయంలో తీవ్ర ఇబ్బందులు పడే వారమని, లైట్లు ఏర్పాటు చేసిన ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు.

# సామాజిక అంశాలపై పోలీసుల అవగాహన





**తిర్యాణి, డిసెంబర్ 26 (ప్రభాత సమాచారం)**
జిల్లా ఎస్పీ శ్రీనివాసరావు ఆదేశాల మేరకు, అడిషనల్ ఎస్పీ ప్రభాకర్ రావు పర్యవేక్షణలో తిర్యని పోలీస్ స్టేషన్ పరిధిలోని సుంగాపూర్ గ్రామంలో పోలీస్ కళాబృందం నూతన చట్టాలు,రోడ్డు ప్రమాదాలు, ట్రాఫిక్ నియమాలు, సైబర్ మోసాలు, గంజాయి నివారణ పై అవగాహన, సీసీ కెమెరాల యొక్క ఆవశ్యకత గురించి ప్రజలకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో భాగంగా ఎస్.ఐ మాధవ్ మాట్లాడుతూ ఈ మధ్యకాలంలో సైబర్ నేరాలు విపరీతంగా పెరుగుతున్నాయని, సైబర్ నేరగాళ్ల మాయ మాటలు నమ్మి మోసపోవద్దని, ఎవరైనా మోసపోయినట్లైతే 1930 నంబర్‌కి పిర్యాదు చేయాలని, పోలీస్ స్టేషన్ పరిధిలో అన్ని గ్రామంలో సిసి కెమెరాలు ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. దీని వల్ల ఏ సంఘటన జరిగిన వెంటనే తెలుస్తుందన్నారు. సీసీ కెమెరాల ఏర్పాటుకు సహకరించలని గ్రామస్థులను కోరారు. తల్లి దండ్రులు పిల్లలను ఉన్నత చదువులు చదివించాలని, యువత చెడు వ్యసనాలకు అలవాటు పడకూడదని,ప్రభుత్వం ,పోలీస్ తరపున అన్ని విధాల సహాయహకారులు ఉంటాయన్నారు. వాహన దారులు తాగి డ్రైవింగ్ చేయవద్దని, లైసెన్స్ లేకుండ వాహనాలు నడపవద్దని, వాహనాలు నడిపేటప్పుడు హెల్మెట్ ఆవశ్యకత గురించి వివరించారు. గ్రామాల్లో అనుమానస్పదంగా వ్యక్తులు కనపడితే తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి ప్రజలకు వివరించారు. గ్రామంలో ఎలాంటి సమస్యలు పోలీసులకు తెలియజేయాలన్నారు. మంత్రాలు, తంత్రాలు మూడనమ్మకాలు నమ్మవద్దన్నారు. కార్యక్రమంలో పోలీస్ సిబ్బందితో పాటు కళాబృందం సభ్యులు రాంచందర్, రోహిత్, చంద్రశేఖర్, రజిత, సంఘవి, గ్రామస్థులు పాల్గొన్నారు.

# హనుమాన్ విగ్రహ ప్రతిష్టాపన

**బోథ్, డిసెంబర్ 26 (ప్రభాత సమాచారం)**
బోథ్ మండలంలోని నకలవాడ గ్రామంలో హనుమాన్ విగ్రహ ప్రతిష్ఠపన కార్యక్రమానికి గురువారం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ ఆడే గజేందర్ పాల్గొని పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అందరూ భక్తి మార్గంలో నడుచుకోవాలని ఆధ్యాత్మికతోనే మానసికోల్లాసం ఉంటుందన్నారు.





### ఆదిలాబాద్‌లో బీజేపీ పార్టీ నూతన

# కార్యాలయం ప్రారంభం

**ఆదిలాబాద్, డిసెంబర్ 26 (ప్రభాత సమాచారం)**
ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలో నూతనంగా నిర్మించిన బీజేపి కార్యాలయాన్ని ఎమ్మెల్యే పాయల్ శంకర్ గురువారం ప్రారంభించారు. ముందుగా ప్రత్యేక పూజలు చేసి రిబ్బన్ కట్ చేసి కార్యాలయాన్ని ప్రారంభించారు.నూతనంగా ప్రారంభించిన పార్టీ కార్యాలయాలను వేదికలుగా చేసుకుని పార్టీని మరింత విస్తరించాలని కార్యకర్తలకు సూచించారు. జిల్లా అధ్యక్షుడు బ్రహ్మానంద్, లాలా మున్న, ఆదినాథ్, దినేశ్, జోగురవి తదితరులున్నారు.

# ఆడే గజేందర్‌ను కలిసిన రెడ్డి సంఘ సభ్యులు

**నేరడిగొండ, డిసెంబర్ 26 (ప్రభాత సమాచారం)**
మండలంలోని కాంగ్రెస్ పార్టీ క్యాంప్ కార్యాలయంలో బోథ్ మండలం కౌట (బి) గ్రామస్తులు గురువారం నియో జకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ ఆడే గజేందర్ ను మర్యాదపూర్వంగా కలిసి సన్మానించారు. రెడ్డి సంఘ అభివృద్ధికి కృషిచేయాలన్నారు. ఈ సందర్భంగా ఆడే గజేందర్ సానుకూలంగా స్పందించారు.

# యువత అన్ని రంగాల్లో రాణించాలి

### ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్

**ఉట్నూర్, డిసెంబర్ 26 (ప్రభాత సమాచారం)**
పోటీ ప్రపంచంలో యువత అన్ని రంగాల్లో రాణించాలని ఖానాపూర్ నియోజకవర్గ శాసనసభ్యులు వెడ్మ బొజ్జు పటేల్ అన్నారు. గురువారం ఉట్నూర్ మండల కేంద్రంలో నూతన సిల్వర్ స్పూన్ ఫ్యామిలీ రెస్టారెంట్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.యువత ప్రైవేటు రంగాల్లో సైతం ముందుకు దూసుకెళ్లాలని అన్నారు. స్వశక్తితో స్వయం ఉపాధిని పొందివారు చరిత్ర పుటల్లో విజేతలుగా నిలిచారని తెలిపారు.పని ఏదైనా కష్టపడే తత్త్వం శ్రమించే సామర్థ్యం ఉన్న ప్రతి ఒక్కరికి సత్ఫలితాలు లభిస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో రెస్టారెంట్ యజమాని, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు ఉన్నారు.



# త్యాగానికి గుర్తుగా వీర్ బాల్ దివస్

### ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి..



**నిర్మల్, డిసెంబర్ 26 (ప్రభాత సమాచారం)**
జిల్లా కేంద్రంలో బస్సు డిపో సమీపంలోని గురుద్వారాలో 'వీర్ బాల్ దివస్' కార్యక్రమాన్ని గురువారం సిక్కు మతస్తులు ఘనంగా నిర్వహించారు .కార్యక్రమంలో అతిథిగా పాల్గొన్న నిర్మల్ ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి సిక్కుల పదవ గురువైన గురు గోవింద్ సింగ్ కుమారులు సాహిబ్ జాద జోరావర్ సింగ్ ,సాహిబ్ జాదా ఫతే సింగ్ లకు నివాళులు అర్పించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ధైర్యసహసాలకు, త్యాగానికి గుర్తుగా వీర్ బాల్ దివస్ కార్యక్రమం నిర్వహించుకుంటారని అన్నారు. నిర్మల్‌లో ఈ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించుకోవడం చాలా ఆనందదాయకమన్నారు. ఈ కార్యక్రమంలో సిక్కులతోపాటు బిజెపి నాయకులు పాల్గొన్నారు.





# ఘనంగా సీపీఐ వందేళ్ళ వేడుకలు

## అరుణ పతాకాలను ఎగురవేసి సంబురాలు

**మంచిర్యాల, డిసెంబర్ 26 (ప్రభాత సమాచారం)**

సీపీఐ వందేళ్ళ ఆవిర్భావ వేడుకలను జిల్లా కేంద్రంలోని సీపీఐ పార్టీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. జిల్లా కార్యదర్శి లక్ష్మణ్ కేక్ కట్ చేసి పంచి పెట్టారు. ఆయన మాట్లాడుతూ సీపీఐ ప్రజలు, కార్మికులు, రైతుల సమ స్యల పరిష్కారం పోరాటాలు చేస్తుందన్నారు. ఈ నెల 30న నల్లగొండ జిల్లాలో జరిగే పార్టీ ఆవిర్భావ ప్రారంభోత్సవ బహిరంగ సభ ర్యాలీని జయప్రదం చేయాలని కోరారు. నాయకులు చంద్రశేఖర్, మల్లయ్య, రవి, నగేష్, పౌలు, పోచన్న, శంకరయ్య, పోశం, రాయమల్లు పాల్గొన్నారు. బెల్లంపల్లిలో సీపీఐ వందేళ్ళ ఉత్సవాలను సీపీఐ కార్యాల యంలో నిర్వహించారు. రాష్ట్ర సమితి సభ్యులు బొల్లం పూర్ణిమ, మిట్టప ల్లి వెంకట స్వామి, జిల్లా కార్యవర్గ సభ్యులు చిప్పనర్స య్యలు జెండాను ఆవిష్కరించారు. సీపీఐ ప్రజల సమస్యల పరిష్కారం, హక్కుల సాధనకు అనేక పోరాటాలు చేసిందన్నారు. కేంద్రంలోని మోదీ ప్రభుత్వం కార్మిక చట్టాలను కాలరాస్తోందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయాలన్నారు. బాబు, లక్ష్మీనారాయణ, చంద్రమాణిక్యం, ఉపేందర్, రాజేష్, సోని, సరోజ, రాజం పాల్గొన్నారు. నస్పూర్‌లో సీపీఐ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా నస్పూర్ కాలనీ, గోదావరి కాలనీ, నాగార్జు కాలనీల్లో అరుణ పతాకాలను ఎగురవేశారు. నస్పూర్‌కాలనీ, నాగార్జునకాలనీల్లో మిర్యాల రాజేశ్వర్ రావు, కంచం పోశంలు, షిర్కే సెంటర్‌లో కలవేన శంకర్‌లు ఎగురవేశారు. సీపీఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు కలవేన శంకర్ మాట్లాడుతూ సీపీఐ పేద ప్రజలకు అండగా నిలుస్తుందన్నారు. జిల్లా కార్యదర్శి రామ డుగు లక్ష్మన్, మండల కార్యదర్శి జోగుల మల్లయ్య, నాయకులు రవి, రేగుంట చంద్ర శేఖర్, కారుకూరి నగేష్, బాజీ సైదా పాల్గొన్నారు. కాసిపేటలో సీపీఐ ఆవిర్భావ వేడుకలను మండల కేం ద్రంలో నిర్వహించారు. మండల కార్యదర్శి దాగం మల్లేష్ సీపీఐ జెండా ను ఆవిష్కరించి మాట్లాడారు. ప్రజా సమస్యల పరిష్కారం, హక్కుల సాధనకు సీపీఐ నిరంతరం పోరాటాలు చేస్తుందన్నారు. గట్టయ్య, దాగం రాజలింగు, సత్తయ్య, దుర్గం పోచం, సుధాకర్, పాల్గొన్నారు. రెబ్బెనలో గోలేటి కేఎల్ మహేంద్ర భవన్ కార్యాలయం వద్ద గురువారం సీపీఐ ఆవిర్భావ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీఐ జిల్లా కార్యదర్శి బద్రి సత్యనారాయణ పార్టీజెండాను ఆవి ష్కరించారు. అనంతరం ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ త్యాగాలచరిత్ర, పోరాటాల పటిమగల పార్టీకేవలం సీపీఐ మాత్ర మేనని అన్నారు. బడుగు, బలహీన వర్గాల కోసం ఎనలేని పోరాటం చేసినట్టు తెలిపారు. ఎలాంటి ప్రలోభాలకు లొంగకుండా రాగద్వేశాలకతీతంగా సీపీఐ పనిచేస్తోందన్నారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. కార్యక్రమంలో మండల సహాయ కార్యదర్శి బి జగ్గయ్య, సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ బ్రాంచ్ కార్యదర్శి ఎస్ తిరుపతి, ఉపాధ్యక్షుడు బయ్యమొగిలి, ఆర్గనైజింగ్ సెక్రెటరీలు శేషరావు, జూపాక రాజేష్, కిరణ్, చంద్రశేఖర్, తదితరులు పాల్గొన్నారు.

# ఫుట్ బాల్ టీంను సన్మానించిన ఎమ్మెల్యే

**ముథోల్, డిసెంబర్ 26 (ప్రభాత సమాచారం)**

భైంసాకు చెందిన ఫ్రెండ్స్ ఫుట్ బాల్ క్లబ్ టీం రాష్ట్ర స్థాయి పోటీలకు ఎపికయ్యింది. ఈ సందర్భంగా వారిని గురువారం ఎమ్మెల్యే పవార్ రామారావ్ పటేల్ సన్మానించి అభినందించారు. ఈ నెల 19న ప్రభుత్వం నిర్వహించిన సీఎం కప్ పోటీల్లో జిల్లా స్థాయి విజేతగా ఎంపికై కలెక్టర్ చేతుల మీదుగా కప్ ను అందుకున్నారు. స్టేట్ లెవెల్ ఎంపిక కావడం అభినందనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో టీం కెప్టెన్ సంతోష్ ఉన్నారు.



## నాణ్యమైన ధాన్యం తీసుకవచ్చి

# మద్దతు ధర పొందాలి

**దండేపల్లి, డిసెంబర్ 26 (ప్రభాత సమాచారం)**

నాణ్యమైన ధాన్యం కొనుగోలు కేంద్రాలకు తీసుకవచ్చి మద్దతు ధర పొందాలని డీఆర్‌డీఏ డీపీఎం వేణుగోపాల్ సూచించారు. నెల్కి వెంకటాపూర్, మదాపూర్, ధర్మరావుపేట, పెద్దపేట, లక్ష్మికాంతపూర్ గ్రామాల్లో గురువారం కేంద్రాలను సందర్శించారు. ఆయన మాట్లాడుతూ దళారులకు ధాన్యం విక్రయించి నష్టపోవద్దని, ప్రభుత్వం మద్దతు ధరతోపాటు సన్నరకం ధాన్యానికి క్వింటాల్‌కు రూ.500 బోనస్ చెల్లిస్తుందన్నారు. రైతులకు ఇబ్బందులు లేకుండా ధాన్యం కొనుగోలు చేయాలని సూచించారు. తూకం వేసిన ధాన్యాన్ని ఎప్పటికప్పుడు రైస్‌మిల్లుకు తరలించాలన్నారు. ఐకేపీ సీఏ మూల తిరుపతిగౌడ్,గ్రామైఖ్య సంఘాల లీడర్లు, వివోఏలు ఉన్నారు.



# పనుల్లో నాణ్యత పాటించాలి

**ఆసిఫాబాద్, డిసెంబర్ 26 (ప్రభాత సమాచారం)**

ఆసిఫాబాద్ మండలంలోని బాబాపూర్ గ్రామంలో ఇటీవల నూతన అంగన్వాడీ భావన నిర్మాణ పనులు డీసీసీ అధ్యక్షులు విశ్వప్రసాద్ రావు ప్రారంభించారు. అంగన్వాడీ నిర్మాణ పనులను గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాణ్యత ఉండేలా చూడాలని ఆసిఫాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చరన్ కాంట్రాక్టర్‌కు సూచించారు.



# యువకుడి ఆత్మహత్య

**బెల్లంపల్లి, డిసెంబర్ 26 (ప్రభాత సమాచారం)**



ప్రేమ విఫలమై యువకుడు ఆత్మహత్య చేసుకున్న సంఘటన గురువారం బెల్లంపల్లిలో చోటు చేసుకుంది. బెల్లంపల్లి పట్టణంలోనిరడగంబాల బస్తీకి చెందిన కాదాసీ సిద్ధార్థ (18) ఇంటర్ మధ్యలో మా నేసి పట్టణంలోని బట్టల షాపులో పనిచేస్తున్నాడు. ఈ క్రమంలో ఓ అమ్మాయితో ప్రేమలో పడ్డాడు. ప్రేమ విఫలం కావడంతో తీకనవ మనస్థాపానికిగురైన కాదాసీ సిద్ధార్థ కాల్ టిక్స్ రైల్వే ట్రాక్ వద్ద గుర్తుతెలియని రైలు కిందపడి ఆత్మహత్య చేసుకున్నాడు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకొని దార్యప్తు జరుపుతున్నారు.

# సురక్ష ఆసుపత్రిని ప్రారంభించిన ఎమ్మెల్యే



**ఆదిలాబాద్, డిసెంబర్ 26 (ప్రభాత సమాచారం)**

పట్టణంలోని విద్యానగర్‌లో చిన్నపిల్లల సురక్ష ఆసుపత్రిని ఎమ్మెల్యే పాయల్ శంకర్ గురువారం ప్రారంభించారు. ప్రారంభానికి వచ్చిన ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే శంకర్‌ను డాక్టర్. కే.శివ కుమార్, కుటుంబ సభ్యులు పుష్పగుచ్ఛం అందజేసి ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం ప్రత్యేక పూజలు నిర్వహించి ఆసుపత్రి ప్రధాన ద్వారాన్ని రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యే ను, బిజెపి నాయకులు, విద్యానగర్ కౌన్సిలర్ కలల శ్రీనివాస్ తదితరులను పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో ఘనంగా సత్కరించారు. ఆసుపత్రికి వచ్చే వారికి మెరుగైన వైద్య అందించాలని సూచించారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు, వైద్య సిబ్బంది ఉన్నారు.

# సాయిబాబా ఆలయ అభివృద్ధికి కృషి

**నిర్మల్, డిసెంబర్ 26 (ప్రభాత సమాచారం)**

డీసీసీ అధ్యక్షులు కూచాడి శ్రీహరి రావు సహకారంతో నిర్మల్ జిల్లా కేంద్రంలోని శ్రీ గండి రామన్న దత్త సాయిబాబా ఆలయ అభివృద్ధి కోసం కృషి చేస్తానని ఆలయ నూతన చైర్మన్ గంగోని బూరాజ్ అన్నారు. గురువారం నూతన చైర్మన్‌తో పాటు ధర్మకర్తలను కాంగ్రెస్ పార్టీ నాయకులు శాలువతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ప్రతి గురువారం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని తెలిపారు.



## కంప్యూటర్ శిక్షణను విద్యార్థులు

# సద్వినియోగంచేసుకోవాలి : ఎమ్మెల్యే పాయల్ శంకర్

## విద్యార్థులకు సర్టిఫికెట్‌లను అందజేసిన ఎమ్మెల్యే

**ఆదిలాబాద్, డిసెంబర్ 26 (ప్రభాత సమాచారం)**

కంప్యూటర్ శిక్షణను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే పాయల్ శంకర్ గారు తెలిపారు. వనవాసి కళ్యాణ్ పరిషత్ ఆధ్వర్యంలో కంప్యూటర్ శిక్షణ పూర్తి చేసుకున్న విద్యార్థులకు సర్టిఫికెట్లు పంపిణీ కార్యక్రమాన్ని గురువారం పట్టణంలోని సరస్వతి శిశు మందిర్ లో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా హాజరై విద్యార్థులకు సర్టిఫికెట్లను అందజేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ.. నేటి కంప్యూటర్ యుగంలో కంప్యూటర్ విద్య ఎంతో అవసరమని పేర్కొన్నారు. కంప్యూటర్ లో ప్రపంచమంతా ముందుకు వెళుతుందన్నారు. వనవాసి కళ్యాణ పరిషత్ కు అవసరమయ్యే కంప్యూటర్లు అందించే విధంగా కృషి చేస్తామన్నారు. ఆదివాసులు అన్ని రంగాల్లో రాణించాలని ఆకాంక్షించారు.



ప్రధాని నరేంద్ర మోడీ ప్రధానమంత్రి జన్ మన్ పథకం ద్వారా గ్రామాలలో ఉపాధి అవకాశాలు కల్పించేలా చర్యలు తీసుకుంటున్నారు అన్నారు. కార్యక్రమంలో వనవాసి కల్యాణ పరిషత్ నాయకులు జంగు, అజయ్, నాగేశ్వర్ ఉన్నారు.





# న్యాయమైన డిమాండ్లను నెరవేర్చాలి

## వినూత్న రీతీలో నిరసన తెలుపుతున్న సమగ్ర శిక్ష అభియాన్ ఉద్యోగులు

**మంచిర్యాల, డిసెంబర్ 26 (ప్రభాత సమాచారం)**

మంచిర్యాల జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ ఎదుట సమగ్ర శిక్ష అభియాన్ ఉద్యోగులు చేస్తున్న సమ్మె గురువారం నాటికి 18వ రోజుకు చేరుకుంది. ఉద్యోగులు శిబిరంలో ఒంటి కాలిపై నిలబడి నిరసన తెలిపారు. ప్రభుత్వం తమ సమస్యలను పరిష్కరించే వరకు ఆందోళన చేస్తామని జేఏసీ అధ్యక్షురాలు సుమలత, ప్రధాన కార్యదర్శి రాజన్నలు వెల్లడించారు. శిబిరాన్ని డె మోక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్ (డీటీఎఫ్) జిల్లా అధ్యక్షుడు రమేష్, ప్రధాన కార్యదర్శి జయ ప్రకాష్, నాయకులు శ్రీనివాస్, జాకీర్, టీఎస్‌యుటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు చక్రపాణి, ప్రధాన కార్యదర్శి రాజావేణు సందర్శించి సంఘీభావం తెలిపారు. ఎస్ఎస్ఏ ఉద్యోగులు చేస్తున్న ఆందోళనకు మద్దతు తెలిపి ఆర్థిక సహాయాన్ని అందించారు. అదే విధంగా కస్తూర్బా పాఠశాలలకు ఉపాధ్యాయుల డిప్యూటేషన్ ఆదేశాలను విరమించుకోవాలని రాష్ట్రోపాధ్యాయ సంఘం అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు వెంకటేశ్వర్లు, బాపులు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. సమగ్ర శిక్ష అభియాన్ ఉద్యోగులు 18 రోజులుగా నిరవధిక సమ్మె చేస్తున్న ఉద్యోగులను చర్చలకు పిలువకుండా ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయులను డిప్యూటేషన్‌పై కస్తూర్బా పాఠశాలలకు పంపించే ఉత్త ర్వులు జారీ చేయడం సరి కాదన్నారు. చెన్నూరులో సమగ్ర శిక్ష ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని తపస్ జిల్లా అధ్యక్షుడు సయింపు శ్రీనివాసరావు పేర్కొన్నారు. గురువారం సరస్వతి శిశు మందిర్ పాఠశాలలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ 18 సంవత్సరాలుగా తక్కువ వేతనాలతో పని చేస్తూ ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఉద్యోగాలను క్రమబద్ధీకరించాలని, ఆరోగ్య బీమా, కనీస వేతనాలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ పాఠశాలల ఉపాధ్యాయులకు బాధ్యతలను కేటాయించడాన్ని ఖం డిస్తున్నామని, దీని వల్ల విద్యార్థులకు నష్టం జరుగుతుందన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించిన చర్యలు తీసుకోవాలని కోరారు. లేని పక్షంలో ఆందోళన మరింత ఉధ్రుతం చేస్తామన్నారు. కార్యక్రమంలో నాయకులు సింగిరెడ్డి సాంబయ్య, తోడె తిరుపతి, చందు, సురేష్ పాల్గొన్నారు.

### చీపుర్లతో ఊడుస్తూ ఎస్ఎస్ఏ ఉద్యోగుల నిరసన

**ఆసిఫాబాద్, డిసెంబర్ 26 (ప్రభాత సమాచారం)**

తమ న్యాయమైన డిమాండ్లను నెరవేర్చాలని కలెక్టరేట్ ఎదుట చేపడుతున్న ఎస్ఎస్ఏ ఉద్యోగులు చేపడుతున్న దీక్షలు గురువారం నాటికి 17వరోజుకు చేరుకున్నాయి. ఈ సందర్భంగా ఎస్ఎస్ఏ ఉద్యోగులు కలెక్టరేట్ ఎదుట చీపుర్లతో ఉడుస్తూ వినూత్నరీతిలో నిరసనవ్యక్తం చేశారు. దీక్ష శిబిరాన్ని టీయూటీఎఫ్ నాయకులు సదాశివ్, వెంకట్ రావు, ధన్‌రాజ్, జలపతి తదితరులు పాల్గొని సంఘీ భావం తెలిపి రూ.10వేల ఆర్థికసాయం చేశారు. అనం తరం గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీఅభ్యర్థి ప్రసన్నహరి కృష్ణ దీక్ష శిబిరాన్ని సందర్శించి మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన ఎస్ఎస్ఏ ఉద్యోగులను వెంటనే రెగ్యూలర్ చేసి పేస్కేల్ అమలు చేయాలన్నారు. కార్యక్రమంలో ఉద్యోగుల సంఘం నాయకులు శృతిక, సంతోష్, అనూప్ పాల్గొన్నారు.

# ధ్యానంతోనే ప్రశాంతత

## ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి...



**మామడ, డిసెంబర్ 26 (ప్రభాత సమాచారం)**

శరీరం దృఢంగా ఉండేందుకు వ్యాయామం ఎలాగో మనసు ప్రశాంతంగా ఉండేందుకు ధ్యానం అవస రమని ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి అన్నారు. గురు వారం మండలంలోని జయరామ్ తండా గ్రామంలో నిర్మించిన పులాజి బాబా ధ్యాన మందిరం ప్రారంభించి, పరిమండల్ గ్రామంలో నిర్మించిన భీమన్న అలయాన్ని ప్రతిష్టాపన మహొూత్సవంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిత్యం మానసిక ఒత్తిడికి గురవు తున్న వారు రోజుల్లో కాసేపైన ధ్యానం చేసి ప్రశాంతంగా ఉండవచ్చున్నారు. ఆలయాల అభివృద్ధి కోసం తన వంతు కృషి కృషి చేస్తానన్నారు. ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో నాయకులు సత్యనారాయణ గౌడ్, రావుల రామనాథ్, రాజారెడ్డి, మల్లే ష్, సురేష్ పాల్గొన్నారు.

## గుడిహత్నూర్ మండల కేంద్రంలో..

# దారి దోపిడీకి యత్నం

**గుడిహత్నూర్, డిసెంబర్ 26 (ప్రభాత సమాచారం)**

గుడిహత్నూర్ మండల కేంద్రంలోని వైన్స్‌లో పని చేసే యువకుడిని వెంబడించి దారి దోపిడికి గుర్తు తెలియని వ్యక్తులు యత్నించారని గుడిహత్నూర్ ఎస్సై మహేందర్ తెలిపారు. ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం మండల కేంద్రంలోని వైన్స్‌లో పనిచేసే బండి సురేష్ బుధవారం రాత్రి వైన్స్‌ను బంద్ చేసి వైన్స్ డబ్బులతో ఇంటికి తన ద్విచక్ర వాహనంపై వస్తుండగా గుర్తు తెలియని నలుగురు వ్యక్తులు అతనిని వెంబడించి జాతీయ రహదారిపై మండల కేంద్రానికి సమీపంలో గల వంతెన వద్ద సురేష్ ద్విచక్ర వాహనాన్ని ఆపి అతనిపై దాడి చేసి అతని వద్ద ఉన్న డబ్బును దోచుకునే ప్రయత్నం చేశారని దారి దోపిడికి యత్నించిన గుర్తు తెలియని వ్యక్తులు పరారీలో ఉన్నారని వారి కోసం గాలి స్తున్నామని ఎస్సై తెలిపారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై మహేందర్ పేర్కొన్నారు.

# జిల్లా క్రీడాకారులు రాష్ట్రస్థాయిలో రాణించాలి




## జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**మంచిర్యాల, డిసెంబర్ 26 (ప్రభాత సమాచారం)**

సి.ఎం. కప్-2024 పోటీలలో జిల్లాస్థాయిలో ఉత్తమ ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన జిల్లా క్రీడాకారులు రాష్ట్రస్థాయిలో రాణించాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. ఈ నెల 27వ తేదీ నుండి కరీంనగర్, వరంగల్, హైదరాబాద్ లలో జరగనున్న రాష్ట్రస్థాయి క్రీడా పోటీలకు జిల్లా నుంచి ఎంపికైన క్రీడాకారులు బయలు దేరుతున్న బస్సులను గురువారం జిల్లా కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల మైదానం నుండి జిల్లా యువజన క్రీడా శాఖ అధికారి కీర్తి రాజ్ వీరు, షెడ్యూల్డ్ కులాల కార్పొరేషన్ ఈ. డి. దుర్గాప్రసాద్, జిల్లా వయోజన విద్యాధికారి పురుషోత్తం నాయక్, జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ అధికారి నీరటి రాజేశ్వరి, జిల్లా సంక్షేమ అధికారి రౌఫ్ ఖాన్ లతో కలిసి జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ సి.ఎం. కప్ -2024 పోటీలలో భాగంగా జిల్లాలో గ్రామపంచాయతీ, మండల, మున్సిపల్, జిల్లా స్థాయిలలో వివిధ క్రీడా విభాగాలలో పోటీలను నిర్వహించి అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన క్రీడాకారులను రాష్ట్రస్థాయి పోటీలలో పాల్గొనేందుకు ఎంపిక చేయడం జరిగిందని తెలిపారు. జిల్లా నుండి 190 మంది క్రీడాకారులు ఈ నెల 27వ తేదీ నుండి జనవరి 2,2025 వరకు జరగనున్న రాష్ట్ర స్థాయి పోటీలలో పాల్గొంటారని, సింగరేణి సంస్థ ద్వారా క్రీడాకారులకు టీ షర్ట్, లోయర్, క్యాప్‌లతో కిట్లను అందించడం జరిగిందని తెలిపారు. క్రీడలతో శారీరక దారు ఢ్యంతో పాటు మానసిక ఉల్లాసం కలుగుతుందని, క్రమ శిక్షణ అలవడుతుందని, ఏకాగ్రత పెంపొందుతుందని అన్నారు. గెలుపు-ఓటములను సమానంగా తీసుకోవ డం, నాయకత్వం, స్నేహతత్వం అలవాటు అవుతాయని, క్రీడాకారులు తాము ఎంచుకున్న లక్ష్యాన్ని సాధించే వి ధంగా పట్టుదలతో కృషి చేసి, రాష్ట్రస్థాయి పోటీలలో జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో సంబంధిత అధికారులు, క్రీడాకారులు పాల్గొన్నారు.

# ఏకీకృత పెన్షన్ విధానాన్ని రద్దు చేయాలి

**ఉట్నూర్, డిసెంబర్ 26 (ప్రభాత సమాచారం)**

కేంద్ర ప్రభుత్వం అమలు చేయబోతున్న ఏకీకృత పెన్షన్ విధానాన్ని రద్దు చేయాలని తెలంగాణ స్టేట్ కంట్రిబ్యూటరీ ఎంప్లాయిస్ యునియన్ రాష్ట్ర కార్య దర్శి శ్రీకాంత్ జాదవ్ డిమాండ్ చేశారు. ఈ మేరకు గురు వారం స్థానిక ప్రెస్ భవన్ లో ఈ పెన్షన్ విధానాన్ని రద్దు చేయాలని డిమాండ్ తో జనవరి 5న ఉట్నూర్ లో నిర్వ హించనున్న ఆదిలాబాద్ పెన్షన్ ఆక్రోష్ కార్యక్రమానికి సంబంధించి వాల్ పోస్టర్లను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అమలు చేయబోతున్న ఏకృత పెన్షన్ విధానాన్ని ఉద్యోగులందరూ వ్యతిరేకిస్తున్నామన్నారు. ఏకృత పెన్షన్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని కొనసాగించాలని, ఉద్యోగులకు సామాజిక భద్రత లేని ఈ పెన్షన్ విధానాన్ని విడనాడాలన్నారు. కేంద్ర ప్రభుత్వం తక్షణమే పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలన్నారు. జనవరి 5న ఉట్నూర్ లో చేపట్టే కార్యక్రమానికి అధిక సంఖ్యలో ఉద్యోగులు పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఈ సంఘం డివిజన్ అధ్యక్షుడు రాథోడ్ ఉపేందర్, ప్రధాన కార్యదర్శి ఆనక అవినాశ్, ఇంద్రవెల్లి మండల అధ్యక్షుడు జాదవ్ మేఘనాత్, నార్నూర్ మండల అధ్యక్షుడు కృష్ణ, గాదిగూడ మండల అధ్యక్షుడు జాదవ్ రంజిత్ సభ్యులు పవన్, దేవు, కైలాశ్, శ్రీనివాస్, ప్రశాంత్, సాడిగే రాజ తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో గాయపడిన వ్యక్తి మృతి

**వాంకిడి, డిసెంబర్ 26 (ప్రభాత సమాచారం)**

మండలంలోని టోల్ ప్లాజా సమీపంలో బుధవారం రాత్రి జరిగిన రోడు ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన మహారాష్ట్రలోని అదెగావ్ గ్రామానికి చెందిన తిప్పన్న గురువారం మహారాష్ట్ర చంద్రపూర్‌లోని ఓ ప్రైవేట్ హాస్పిటల్ చికిత్స పొందుతూ గురువారం తెల్లవారుజామున తిప్పన్న మృతి చెందగా, ప్రమాదంలో గాయపడ్డ వాంకిడి మండలం సామెల గ్రామానికి చెందిన దేవల్ బాపు ప్రస్తుతం ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నట్లు ఎస్ఐ ప్రశాంత్ తెలిపారు.

# కలప తెప్పలు అధికారుల కళ్లకు గంతలు



- ప్రాణహిత నది మార్గంలో అక్రమ దందా
- ప్రాణహిత,జాతీయ రహదారి మార్గంలో..
- తెప్పల ద్వారా ప్రాణహిత నదిమీదుగా తరలింపు
- కలప అక్రమ రవాణాకు అడ్డాగా ప్రాణహిత తీరం



**(ప్రభాత సమాచారం, ప్రత్యేక ప్రతినిధి)**

ప్రాణహిత నది మీదుగా టేకు కలప అక్రమ రవాణా జోరుగా సాగుతోంది. స్మగ్లర్లు కలపను తెప్పలుగా మార్చి నది మీదుగా అక్రమంగా తరలిస్తున్నారు. అధికారుల కళ్లు కప్పి మహారాష్ట్ర నుంచి మంచిర్యాల మీదుగా ఇతర జిల్లాలకు తరలించి సొమ్ము చేసుకుంటున్నారు. పొరుగు రాష్ట్రం నుంచి కలప అక్రమ రవాణా తగ్గినట్లు అధికారులు భావిస్తున్నప్పటికీ స్మగర్లు గుట్టుచప్పుడు కాకుండా లక్షల రూపాయల విలువగల కలపను ఎల్లలు దాటిస్తూనే ఉన్నారు. మహారాష్ట్రలోని పలు గ్రామాలకు ప్రాణహిత ఇవతలి వైపున ఉన్న పలు ఊర్లతో రాకపోకలు, వ్యాపారాలు కొనసాగుతున్నాయి. ఇందులో అక్రమంగా చేసే దందాలే అధికంగా ఉన్నాయి. ప్రాణహిత నది సరిహద్దున ఉన్న మహారాష్ట్ర అటవీ ప్రాంతం నుంచి మంచిర్యాల జిల్లాలోని కోటపల్లి, వేమనపల్లి మండలాల్లో వివిధ గ్రామాల మీదుగా జిల్లాలోని పలు ప్రాంతాలతో పాటు పెద్దపల్లి, భూపాలపల్లి జిల్లాలకు కలప అక్రమ రవాణా అవుతోంది. ఆయా మండలాల్లోని పలు గ్రామాలు ప్రాణహిత నదీ తీరానికి సరిహద్దున ఉన్నాయి. నదీ అవతలి వైపు ఉన్న మహారాష్ట్రలోని తేకడ, రేగుంట, గర్కంపల్లి, మొట్లగూడెం తదితర ప్రాంతాల నుంచి అక్కడి స్మగర్లు టేకు చెట్లను నరికి దుంగలుగా మలుస్తున్నారు. ఈ దుంగలతో తయారు చేసిన తెప్పలను వర్షాకాలంలో ప్రవాహం ఉన్న రోజుల్లో ప్రాణహిత మీదుగా ఇవతలివైపు తరలిస్తున్నారు. వేసవిలో నీరులేని సమయంలో నేరుగా వాటిని నది దాటిస్తున్నారు. అలా ప్రాణహిత దాటి తెలంగాణకు వచ్చిన కలపను స్మగ్లర్లు స్వాధీనం చేసుకొని రహస్య ప్రాంతాల్లో నిలువ చేసుకుని అదునుచూసి ఇతర ప్రాంతాలకు తరలిస్తూ సొమ్ము చేసుకుంటున్నారు.

**జాతీయ రహదారి మీదుగా..**

మహారాష్ట్రలోని అటవీ ప్రాంతాల నుంచి కలపను ఇవతలి వైపు సులువుగా తరలించేందుకు అక్కడి స్మగ్లర్లకు ప్రాణహిత నది కలిసి వస్తోంది. అక్రమ కలపను పట్టణ ప్రాంతాలకు తరలించేందుకు ఇక్కడి స్మగ్లర్లు 63వ జాతీయ రహదారిని ఎంచుకుంటున్నారు. అక్కడి కలప డిపోల్లో కొంతమేర పర్మిట్ కలపను కొనుగోలు చేస్తున్న స్మగ్లర్లు దానికి అక్రమంగా రవాణా చేసిన కలపను జతచేసి వివిధ వాహనాల ద్వారా అనుమానం రాకుండా సరిహద్దులు దాటిస్తున్నారు. జాతీయ రహదారిపై ఎక్కడ అటవీశాఖ తనిఖీ కేంద్రాలు లేకపోవడం స్మగర్లకు కలిసివస్తోంది. జూలైలో కోటపల్లి మండలం జనగామ శివారులోకి ప్రాణహిత నదిలో తెప్పలుగా టేకు కలప వస్తుందన్న సమాచారం మేరకు అటవీ అధికారులు నిఘా ఉంచారు. తీరం వెంట గాలింపు చేపట్టగా సుమారు రూ.4 లక్షల విలువైన 20 టేకు దుంగలు లభ్యమయ్యాయి. అలాగే 29న కోటపల్లి మండలం వెంచపల్లి సమీపంలోని ప్రాణహిత నది మీదుగా తెలంగాణకు తెప్పల ద్వారా అక్రమంగా తరలిస్తున్న 29 టేకు దుంగలను అటవీ అధికారులు పట్టుకున్నారు. ఆ కలప విలువ రూ.2 లక్షలు ఉన్నట్లు తెలిపారు. గతేడాది అక్టోబరులో కోటపల్లి మండలం లింగన్నపేట వైపు నుంచి చెన్నూరుకు ఓ వాహనంలో అక్రమంగా తరలిస్తున్న టేకు కలపను అధికారులు పట్టుకున్నారు. ఇందులో 20 వరకు టేకు దుంగలు ఉండగా రూ.లక్ష విలువైన కలపను అధికారులు స్వాధీనం చేసుకున్నారు. వాళ్ల కళ్లు గప్పి స్మగ్లర్లు తరలించేదే పెద్ద మొత్తంలో ఉంటుందనే ప్రచారం ఉంది.

## జైనథ్ ఆలయంలో హైకోర్టు జడ్జీ పూజలు



**జైనథ్, డిసెంబర్ 26 (ప్రభాత సమాచారం)**

హైకోర్టు జడ్జి డి.రమాకాంత్ గురువారం జైనథ్ మండల కేంద్రంలోని ప్రసిద్ధ లక్ష్మీనారాయణస్వామి ఆలయాన్ని దర్శించుకున్నారు. మహారాష్ట్రలోని తాడోబాకు కుటుంబ సమేతంగా వెళ్లిన ఆయన తిరుగు ప్రయాణంలో ఆలయంలో ప్రత్యేక పూజలు జరిపారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకుడు సంపత్ కుమార్ ఆశీర్వచనాలు అందించి శాలువాతో సత్కరించారు. ఆలయ విశిష్టత గురించి వివరించారు.

## ప్రభుత్వాసుపత్రిలో మెరుగైన వైద్య సేవలు అందించాలి

### సిబ్బందిని భర్తీ చేయాలని ఎమ్మెల్యేకు వినతి

**ఖానాపూర్, డిసెంబర్ 26 (ప్రభాత సమాచారం)**

ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు సరియగు వైద్య సేవలు అందడం లేదని సీపీఐ ఎంఎల్ న్యూ డెమోక్రసి పార్టీ ఖానాపూర్ డివిజన్ కార్యదర్శి సునారికారి రాజేష్ పేర్కొన్నారు. నిర్మల్ జిల్లా కడెం మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో దీర్ఘకాలికంగా సమస్యలతో రోగులకు పూర్తిస్థాయిలో వైద్యులు రోగులకు సేవలు అందించడం లేదని పేద ప్రజలకు సరియగు వైద్య సేవలు అందించాలని నియోజకవర్గ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్‌ను గురువారం సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ పార్టీ ఆధ్వర్యంలో వినతిపత్రం అందచేశారు. ఈ సందర్భంగా సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ పార్టీ ఖానాపూర్ డివిజన్ కార్యదర్శి సునారికారి రాజేష్ మాట్లాడుతూ కడెం మండల కేంద్రంలోని ప్రభుత్వాసుపత్రిలో సమస్యలు దీర్ఘకాలికంగా కొట్టుమిట్టులాడుతుంది అని అన్నారు. ఉన్న వైద్య అధికారి రెగ్యులర్‌గా రావడం లేదని, మండలంలోని అనేక మారుమూల గిరిజన గ్రామాల నుండి రోగులు ప్రభుత్వాసుప త్రికి వస్తే వైద్యులు ఉండరు అని అన్నారు. సమస్యలను వెంటనే పరి ష్కరించి రెగ్యులర్‌గా డాక్టర్, సిబ్బందిని పూర్తిస్థాయిలో భర్తీ చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఐఎఫ్టియు జిల్లా కోశాధికారి దుర్గంలింగన్న, తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ చెత్తవాహనంలో శిశువు మృతదేహం

**నిర్మల్ జిల్లా కేంద్రంలో హృదయవిదారకమైన ఘటన**

**నిర్మల్, డిసెంబర్ 26 (ప్రభాత సమాచారం)**

*‘అమ్మా.. నవమాసాలు నన్ను మోసేందుకు నువ్వెన్ని కష్టాలు పడ్డావో.. అసలు ఓ బిడ్డ అంటూ ఉంటే చాలని ఎన్ని పూజలు చేశావో.. నన్ను కనేటప్పుడూ నువ్వెంత నరకయాతన అనుభవించావో..’*
*‘నాన్నా.. నాకంటూ ఓ బిడ్డ ఉండాలని నువ్వు కూడా ఎంత తాపత్రయపడ్డావో..*
*అమ్మ కడుపులోకి నేను వచ్చానని తెలిసి నువ్వె సంతోషించావో..*
*నేను బయటి ప్రపంచంలోకి వస్తున్నప్పుడూ ఎంతగా ఉక్కిరిబిక్కిరయ్యావో..’ ‘మరెందుకు నేను పుట్టగానే ఇలా చెత్తబండిలోకి విసిరేశారు.. నేను ఆడపిల్లననా.. లేక నేను పుట్టగానే కన్నుమూశాననా.. నేను మీలా ఓ మనిషిగానే పుట్టాను కదా.. నేను చచ్చిపోయి ఉంటే.. కనీసం ఖననం చేసేందుకూ మీకు చేతులు రాలేదా.. అసలు ఇంత చిన్న రూపాన్ని అలా చెత్తబండిలోకి విసిరేసేందుకు మీకు మనసెలా వచ్చింది..’*

అంటూ ఆ చెత్తబండిలో నుంచి బయటపడ్డ నవజాత శిశువు ఆత్మ ఆక్రోశిస్తోంది!. హృదయవిదారకమైన ఈ ఘటనను చూసి అమ్మతనం, మానవత్వం అంటూ లేని.. ఆ కుటుంబం జాడెక్కడని సభ్య సమాజం ఆవేశంగా ప్రశ్నిస్తోంది. వివరాలు.. జిల్లా కేంద్రంలోని హాస్పిటల్స్ లైన్‌లో చెత్త తీసుకువెళ్లే మున్సిపల్ ట్రాక్టర్ గుర్తు తెలియని వ్యక్తులు కవర్లో పెట్టి నవజాత శిశువును పడేశారు. చెత్తట్రాక్టర్ బంగల్పేట్ శివారులోగల డంప్ యార్డుకు వెళ్లే మార్గంలో మహాలక్ష్మివాడ సమీపంలోకి రాగానే.. అందులోంచి ఆ కవర్ కింద పడిపోయి శిశువు మృతదేహం బయటకు వచ్చింది. గమనించిన స్థానికులు వెంటనే పోలీసులు, 108కు సమాచారం ఇచ్చారు. ఈ మేరకు సీఐ ప్రవీణ్ కుమార్ సిబ్బందితో కలిసి అక్కడికి చేరుకుని ఘటనా స్థలాన్ని పరిశీలించారు. ఆ శిశువు మృతి చెందినట్లు 108 సిబ్బంది నిర్ధారించారు. దీంతో కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు పట్టణ సీఐ పేర్కొన్నారు.



## విజయ్ హజారే ట్రోఫీకి ఎంపిక

**ఆదిలాబాద్, డిసెంబర్ 26 (ప్రభాత సమాచారం)**

జిల్లా కేంద్రానికి చెందిన కొడిమెల హిమతేజ బీసీసీ ఐ విజయ్ హజా రే వన్డే టోర్నమెంట్ కు ఎంపికయ్యాడు. హైదరాబాద్ తరఫున ప్రాతినిధ్యం వహిస్తున్న హిమతేజ బీసీసీఐ అండర్ 23 వన్డే టోర్నమెంట్ జట్టు కెప్టెన్గా వ్యవహరించి బ్యాటర్గా సత్తాచాటాడు. ఆరు మ్యాచుల్లో 624 పరుగులతో ప్రతి భ కనబరిచినట్లు కోచ్ జయేంద్ర పటాస్కర్ తెలిపారు. ఇటీవల జరిగిన రంజీ ట్రోఫీలో సైతం సత్తాచాటిన ఈ యువ క్రికెటర్ ఈ టోర్నమెంట్లో మెరిస్తే ఐపీఎల్ మ్యాచ్‌లో అవకాశాలు రావడమే కాకుండా జాతీయ జట్టుకు ప్రాతినిధ్యం వహించే అవకాశాలు పుష్కలంగా ఉంటాయని శిక్షకుడు తెలిపారు.

## ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలి

**ఆదిలాబాద్, డిసెంబర్ 26 (ప్రభాత సమాచారం)**

ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలని పీఆర్టీయూ తెలంగాణ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు నూర్సింగ్, నవీన్ యాదవ్ డిమాండ్ చేశారు. గురువారం ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ సీపీఎస్ రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని, పెండింగ్ బిల్లులు చెల్లించాలని, 317 బాధితులకు న్యాయం చేయాలని, సమగ్ర శిక్షా అభియాన్ ఉద్యోగుల స్థానంలో ఇస్తున్న డిప్యూటేషన్లను రద్దు చేయాలని, గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలల్లో పనిచేస్తున్న కాంట్రాక్ట్ ఉపాధ్యాయుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని అన్నారు. అనంతరం పలు అంశాలపై తీర్మానాలు చేశారు. సమావేశంలో నాయకులు జాదవ్ ప్రకాష్, మోహన్ సింగ్, ముజీబ్, దాసరి బాబు, సంతోష్, రమేశ్, రామేశ్వర్, గణేశ్, రాజేశ్వర్, దేవిచంద్, తదితరులు పాల్గొన్నారు.

## నేడు శిక్షణ కానిస్టేబుళ్ల పాసింగ్ అవుట్ పరేడ్

**మంచిర్యాల, డిసెంబర్ 26 (ప్రభాత సమాచారం)**

తొమ్మిది నెలలపాటు కఠిన శిక్షణ పొందిన 550మంది కానిస్టేబుళ్ల పాసింగ్ అవుట్ పరేడ్ ఈ నెల 27న నిర్వహించనున్నట్లు 13వ ప్రత్యేక పోలీస్ బెటాలియన్ కమాండెంట్ పి.వెంకటరాములు తెలిపారు. గురువారం ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలోని వివిధ ప్రాంతాలకు చెందిన 550 మంది కానిస్టేబుళ్ల శిక్షణ పూర్తి కాగా పాసింగ్ అవుట్ పరేడు సిద్ధమయ్యారని తెలిపారు. చట్టం, నేర పరిశోధన, ఆయుధ శిక్షణ, ఫిజికల్ ఫిట్నెస్, సాంకేతిక విద్య, పరుగు పందెం, కరాటే, యోగా, మ్యాప్ రీడింగ్, వాహనాలు నడపడం తది తర అంశాలతోపాటు మానవతా విలువలు, వ్యక్తిత్వ వికాసంలో కూడా నైపుణ్యం సాధించారని తెలిపారు. పరేడు కలెక్టర్ కుమార్ దీపక్ ముఖ్య అతిథిగా, మంచి ర్యాల డీసీపీ భాస్కర్, ఏసీపీ ప్రకాశ్ అతిథులుగా హాజరవుతున్నారని తెలిపారు. శిక్షణ కానిస్టేబుళ్ల సాహసోపేత విన్యాసాల ప్రదర్శన ఉంటుందని అన్నారు.





## మౌనమునికి ఆశ్రు నివాళి

దివంగత మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ అరుదైన ఫొటోలు..







# మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ కన్నుమూత

(ప్రభాత సమాచారం, న్యూస్ డెస్క్)

మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ తుది శ్వాస విడిచారు. ఢిల్లీలోని ఎయిమ్స్ ఆసుపత్రిలో అత్యవసర విభాగంలో చికిత్స పొందుతూ కాసేపటి క్రితం కన్నుమూశారు. 92 ఏళ్ల మన్మోహన్ సింగ్ ఆరోగ్యం తీవ్రంగా విషమించి, ఊపిరి తీసుకోవడం కూడా కష్టంగా మారడంతో ఆయనను హుటాహుటిన ఎయిమ్స్‌లో చేర్పించారు. కాగా 2004 నుంచి 2014 వరకు భారత ప్రధానిగా బాధ్యతలు చేపట్టిన ఆయన, ఈ ఏడాది ప్రథమంలో రాజ్యసభ నుంచి రిటైర్ అయ్యారు. మన్మోహన్ సింగ్ 1932 సెప్టెంబర్ 26న పంజాబ్ (ప్రస్తుత పాకిస్తాన్) లోని కోహ్లీ కుటుంబంలో జన్మించారు. 1952 లో బ్యాచ్ లర్ డిగ్రీ పూర్తి చేసి, 1962లో ఆక్స్ఫర్డ్ యూనివర్సిటీ నుంచి డాక్టరేట్ అందుకున్నారు. 1991 రాజ్యసభ సభ్యునిగా ఎన్నికై, పీవీ సంస్కరణల్లో ఆర్థిక మంత్రిగా కీలక పాత్ర పోషించారు.













# నియమాల మాల

# అయ్యప్ప దీక్ష

**-అయ్యప్ప స్మరణ శుభదాయకం - ఊరూరా అయ్యప్ప నామస్మరణం**
**- ఏటేటా పెరుగుతున్న దీక్షాపరులు**







స్వామియే శరణం అయ్యప్ప.. ఎవరి నోటవిన్నా ఇదే మాట.. ఎక్కడ చూసిన అయ్యప్ప స్వామి దీక్షాదారులే.. మనసారా అయ్యప్ప స్వామికి కొలవడమే ఈ కార్తిక మాస దీక్ష పరమార్థం. 40రోజులు (మండల కాలం) దీక్ష పూర్తిచేసిన అయ్యప్ప స్వాములు 41వ రోజు ఇరుముడి కట్టుకొని శబరి యాత్రకు బయలుదేరుతారు. అయ్యప్ప స్వామికి ఎంతో ఇష్టమైన నెయ్యి కొబ్బరికాయలో నింపి శబరిమలైకు వెళ్లి అయ్యప్ప స్వామికి సమర్పించడం ఈ దీక్ష ప్రత్యేకత. కులమతాలకు చోటు లేకుండా ధనిక, బేద అన్న తేడాలేకుండా అయ్యప్ప స్వాములు అంతా సమానమేనని చాటి చెప్పేది అయ్యప్ప దీక్ష. దీక్షచేసే ప్రతిఒక్కరితో అయ్యప్ప స్వామి కొలువై ఉన్నాడని భావించి ప్రతిఒక్కరూ తలవంచి నమస్కరించే గొప్ప లక్షణం కేవలం ఒక్క అయ్యప్ప స్వామి దీక్షకే దక్కుతుంది. ఈ మండల కాలంలో దీక్షచేస్తే స్వాములు రోజులలో ఒక్కోసారి బిక్ష (భోజనం) అల్పాహారం ఉదయం సూర్యోదయంకన్నా ముందు పూజలు చేయాలి. ఈ దీక్షచేసే స్వాములకు అటు ఆరోగ్యం, ఇటు శరీరంలో ఎంతో మేలు చేకూరుతుంది. ఈ దీక్షలకుగల ప్రాధాన్యత పాటించాల్సిన నియమాలు అయ్యప్ప స్వామి విధానంపై ప్రత్యక కథనం..

**కరోనాతో దీక్షకు దూరం :**

గతేడాది కరోనా వల్ల అయ్యప్ప స్వామి దీక్షను తీసుకునేందుకు చాలామంది వెనుకడుగేశారు. ముఖ్యంగా కేరళ ప్రభుత్వంకూడ గతేడాది ఎవరిని దర్శనానికి రాకూడదని చెప్పడంతో ముఖ్యంగా తెలుగు రాష్ట్రాలలో ప్రతి ఏడాది దీక్షలు తీసుకునే వారంతా గతేడాది అయ్యప్ప స్వామి మాలదారులకు దూరమయ్యారు. తిరిగి ఈ ఏడాది కేరళ ప్రభుత్వం అయ్యప్ప స్వామి దర్శనానికి అనుమతి ఇవ్వడంతో భక్తులంతా ఈ ఏడాది దీక్షలు తీసుకునేందుకు సిద్ధమయ్యారు.

**రెండు డోసులు తప్పనిసరి :**

అయ్యప్ప స్వామి దీక్షను తీసుకునే భక్తులు దీక్షకాలం పూర్తి చేసి ఇరుముడితో అయ్యప్ప స్వామిని దర్శించుకునేందుకు వెళ్లే వారు అప్పటిలోగా కచ్చితంగా రెండు డోసుల టీకాను తీసుకుంటేనే దర్శనానికి అనుమతి ఇస్తామని కేరళ ప్రభుత్వం తేల్చి చెప్పింది. దీంతో ప్రతిఒక్కరూ రెండు డోసులు తప్పని సరి తీసుకునేందుకు ఏర్పాట్లు చేసుకున్నారు.

**దీక్షకు రెండురోజుల ముందు :**

అయ్యప్పస్వామి మాల ధరించాలి అనుకునే వారు రెండు రోజుల ముందు పవిత్రంగా ఉండాలి. చెడు అలవాట్లకు దూరంగా ఉండాలి. ముఖ్యంగా మద్యం, మాంసాహారాలు తీసుకోరాదు. గోళ్లు, తలవెంట్రుకలు ముందే కత్తరించుకోవాలి. దీక్ష తీసుకునే ముందు ఇంట్లో తల్లిదండ్రులు, పెళ్లి అయిన వారు భార్య అనుమతి తప్పకుండా తీసుకోవాలి.

**కార్తీక మాసంలో అయ్యప్ప దీక్ష :**

పవిత్రమైన కార్తీక మాసంలో అయ్యప్ప మాల దీక్షను తీసుకునేందుకు ఎంతో మంది ఇష్టపడుతారు. కార్తిక మాసంలో దీక్ష తీసుకొని స్వాములు మండల కాలాన్ని పూర్తి చేస్తారు. శ్రావణ మాసం తర్వాత అంతగా భక్తిశ్రద్ధలతో ప్రజలంతా కార్తీక మాసంలోనే అధికంగా ప్రాధాన్యత ఇస్తారు. ఈ కార్తీక మాసంలో నోములు, అయ్యప్ప స్వామి దీక్షలు చేపట్టి ప్రత్యేక పూజలు భక్తి శ్రద్ధలతో నిర్వహిస్తారు.

**మాల వేసుకునే రోజు :**

అయ్యప్ప స్వామి మాలవేసుకునే వారు కాళ్లకు పాదరక్షలు లేకుండా ఉతికిన బట్టలు వేసుకొని దగ్గరలో ఉన్న అయ్యప్ప స్వామి గుడికి వెళ్లాలి. నల్ల రంగు లుంగి, షర్ట్ కండువా తులసీ మాలను తీసుకొని వెళ్లాలి. మాలధరించేవారు నుదుట గంధం, విబూది, కుంకుమ పెట్టుకోవాలి. ఆరుసార్లు మాల పూర్తి చేసుకొని దీక్షను తీసుకున్న గురుస్వాములతో మాల వేయించుకోవాలి. గురుస్వామి చెప్పినట్లుగా భక్తి శ్రద్ధలతో ప్రతినిత్యం పూజ చేసుకోవాలి. మాల ధరించే వరకు మంచినీరు కూడా తీసుకోకూడదు.

**దీక్ష తీసుకున్నాక :** అయ్యప్ప మాల ధరించిన స్వాములు మండల కాలం పూర్తి చేసేందుకు బయట ఎక్కడైన ఇళ్లు సమాకూర్చుకోవాలి. గ్రామాల్లో, పట్టణాల్లో స్వాములంతా కలిసి ప్రత్యేకంగా సన్నిధానం ఏర్పాటు చేసుకోవచ్చు. సన్నిదానంలో ప్రత్యేకంగా పీఠం ఏర్పాటుచేసి దానిమీద నూతన వస్త్రాలుఉంచి బియ్యం పోసిన గణపతి సుబ్రహ్మణ్య, అయ్యప్ప స్వామి చిత్రపటానికి పెట్టాలి. చిత్రపటానికి అలంకరణచేసి ప్రతినిత్యం దీపారాధనచేసి స్వామి వారికి పూజలు చేయాలి ముందుగా గణపతి తర్వాత సుబ్రహ్మణ్యం ఆ తర్వాత అయ్యప్ప స్వామికి అష్టోత్తరాలను చదువుతు పూజలు చేయాలి. పూజ ముగిసే వరకు మంచి నీరుకూడ తాగరాదు. పూజ అనంతరం స్వామి వారి తీర్థప్రసాదములు స్వీకరించాలి. అనంతరం మాల ధరించిన స్వాములకు సాష్టాంగ నమస్కారాలతో పాదాలు తీసుకోవాలి.

**స్వాములు వారి పేర్లు :** మొదటి సారి మాల ధరించిన స్వామిని కన్నెస్వామి అని పిలుస్తారు. అయ్యప్ప స్వామికి కన్నె స్వాములు అంటే మహాప్రీతి అందుకే కన్నె స్వామికి ప్రత్యేక పూజలో ప్రాధాన్యతనిస్తారు. రెండవసారి కత్తి స్వామి, మూడోవ సారి గంట స్వామి, నాలువసారి గధ స్వామి, ఐదవసారి పేరు స్వామి, ఆరవసారి నుండి గురుస్వామి అని పిలుస్తారు. కన్నె, కత్తి, గంట, గధ స్వాములకు ఇరుముడిని నెత్తిన ఎత్తి పెట్టే అర్హత ఏ మాత్రం ఉండదు. వీరంతా గురు స్వాముల చేతుల మీదుగా ఇరుముడిని ఎత్తి, దించిపించుకోవాలి.

**పడి పూజ :** కేవలం అయ్యప్ప స్వామి దీక్షపరులే కాకుండా స్వామి భక్తులు ఈ మహాపడి పూజ నిర్వహించేందుకు తమకు ఉన్న దానితో పూజ కార్యక్రమాన్ని నిర్వహించుకుంటారు. అయ్యప్ప స్వామి పడికి 18 గుణాలతో పోలి ఉన్న 18 మంది దేవతామూర్తులు ఆ పదునేసాంబడి రూపంలో ఉండి పూజిస్తారు. మాల ధరించిన స్వాములు గణపతి పూజతో ముందుగా పూజను ప్రారంభిస్తారు. గురుస్వామి చేతుల మీదుగా పడి పూజ కార్యక్రమాన్ని నిర్వహిస్తారు. పూజకు వచ్చిన స్వాములు భక్తులు అంతా కలిసి భక్తి శ్రద్ధలతో భజనలు చేస్తారు.

**అభిషేకం..** అయ్యప్ప స్వామి అభిషేక ప్రియుడు. కావున అయ్యప్ప స్వామిని నెయ్యి, పంచామృతం, పాలు, పెరుగు, తేనె, పండ్లు, గంధం, విభూదిలతో అయ్యప్ప సామికి అభిషేకం చేస్తారు.

**అన్నదానం..** అన్ని దానాలలో కెల్లా అన్నదానం మిన్న. అయ్యప్ప స్వాములు తమ శక్తి కొద్దిగా ఐదుగురు అంతకన్న ఎక్కువ మందికి తమ ఇంట్లో అయ్యప్ప స్వాములకు అన్నదానం చేస్తారు. మధ్యాహ్నం సమయంలో అన్నదానం రాత్రి వేళలలో అల్పాహరం స్వాములకు పెడుతారు.

**మాతా స్వాములు..** అయ్యప్ప మాల ధరించుటకు ఆడవారు 10 సంవత్సరాల లోపు 50 సంవత్సరాలు దాటిన వారు మాల ధరించుటకు అర్హులు. 10 సంవత్సరాలు దాటిన వారు 50 సంవత్సరాల లోపు వారు ఎట్టి పరిస్తితిలలోను మాల ధరించరాదు.

**ఎరుమేలి - వావరు స్వామి**

మాల ధరించిన స్వాములు ఇరుముడిని ఎత్తుకోని శబరి యాత్రలో ముందుగా ఎరుమెళిలో ఉన్న వావరు స్వామిని ధరించుకోవాలి. అయ్యప్ప స్వామి నాడు వావరు స్వామికి మాట ఇచ్చారు. ముందుగా తనను దర్శించుకోవడానికి వచ్చే భక్తులు నిన్ను దర్శించుకున్న తర్వాతే నా సన్నిధానానికి చేరుకుంటారని మాట ఇస్తారు. అందుకే అయ్యప్ప స్వాములు ముందుగా వావరున్ని దర్శించుకుంటున్నారు.

**శనిశ్వరునికి మాట..** అయ్యప్ప స్వామి శనిశ్వరునికి మాట ఇస్తారు. నా దగ్గరికి మాల ధరించి వచ్చే స్వాములు మీకు ఎంతో ఇష్టమైన నలుపు రంగు వస్త్రాలను ధరించి 41 రోజులు గోరకఠిన దీక్షను చేస్తారాని వారిని ఎట్టి పరిస్థితిలలోను పట్టి పీడించరాదని అయ్యప్ప స్వామి శనీశ్వరునితో అంటాడు. అందుకు శనిశ్వరుడు చెప్పినట్టుగా మండల కాలం దీక్షసమయంలో నలుపు వస్త్రాలనుధరించి నేలపై పడుకొని సుగంధ ద్రవ్యాలకు అన్ని సుఖాలకు దూరం ఉంటూ మండల కాలం ఒంటిపూట శాఖహర భోజనం, రాత్రి వేళలలో అల్పాహరంతో దీక్ష చేయాలని చెబుతారు.

**ఇరుముడి..** మండల కాలం దీక్ష పూర్తి చేసుకున్న అయ్యప్ప స్వామి భక్తులు ఏదైనా గుడిలో గురుస్వామి చేతుల మీదుగా ఇరుముడిని కట్టించుకోని శబరి యాత్రకు బయలుదేరి వెళ్లాలి. ఇరుముడిలో వస్త్రాలు, నెయ్యి నింపిన కొబ్బరి కాయతో పాటు గణపతి దగ్గర పదునేసాంబడి దగ్గర , మలికాపూరస్థమం దగ్గర, తిరుగు ప్రయాణంలో కోట్టేందుకు కొబ్బరికాయలను ఇరుముడిగా పెడుతారు. మరోవైపు బియ్యం, పూజ సామాగ్రీ ఇరుముడిలో పెడుతారు. ఇరుముడిలో పెట్టి వాటిని శబరి యాత్రకు బయలుదేరే అయ్యప్ప స్వామిల నెత్తిన ఇరుముడిని పెడుతారు.

**- ప్రభాత సమచారం, ఇచ్చోడ**

# ముగిసిన జాతీయ స్థాయి సాఫ్ట్‌బాల్ పోటీలు




- విజేతగా నిలిచిన కేరళ జట్టు
- క్రీడలను జీవితంలో భాగం చేసుకోవాలి
- విజేతలకు బహుమతులు అందజేసిన జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

బెల్లంపల్లి, డిసెంబర్ 26 (ప్రభాత సమాచారం) క్రీడల ను ప్రతీ ఒక్కరు వారి జీవితంలో భాగం చేసుకో వాలని కలెక్టర్ కుమార్‌దీపక్ అన్నారు. మూడు రోజు లుగా పట్టణంలోని తిలక్ మైదానంలో నిర్వహిస్తున్న 9వ జాతీయ సాఫ్ట్ బేస్‌బాల్ చాంపియన్ షిప్ పోటీ లు గురువారం ముగిశాయి. విజేతల బహుమతి కార్యక్ర మానికి కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజర య్యారు. ఆయ న మాట్లాడుతూ క్రీడలు ప్రతీ ఒక్క రికి శారీరకంగా మానసికంగా దృఢంగా ఉండడానికి దోహదం చేస్తాయ న్నారు. క్రీడలు క్రమశిక్షణను పెం పొందిస్తాయన్నారు. క్రీడల్లో రాణిస్తే ప్రభుత్వ ఉద్యో గాలు సైతం వచ్చే అవ కాశాలు ఉంటాయన్నారు. అనంతరం పోటీల్లో విజే తలైన సబ్ జూనియర్ బాలురు, బాలికల విభాగాల్లో కేరళ, అలాగే యూత్ మహిళ, పురుషుల విభాగంలో కేరళ జట్లు విజేతగా నిలిచాయి. గెలిచిన జట్లకు కలెక్ట ర్ ట్రోఫీలు అందజేశారు. రాష్ట్ర సాఫ్ట్ బేస్‌బాల్ అధ్య క్షుడు రవికు మార్, ప్రధాన కార్యదర్శి గురువేందర్, ట్రెజరర్ దివా కర్, జిల్లా త్రోబాల్ సెక్రటరీ యాదండ్ల బలరాం, నాయకులు నాతరి స్వామి, మునిమంద రమేష్, వివిధ రాష్ట్రాల క్రీడాకారులు పాల్గొన్నారు.

**క్రీడల్లో రాణించిన జట్లు..**

9వజాతీయ స్థాయి సాఫ్ట్ బేస్‌బాల్ పోటీల్లో సబ్ జూనియర్‌బాలుర విభాగంలో మొదటి స్థానంలో కేరళ, ద్వితీయ మహారాష్ట్ర, తృతీయ తెలంగాణ నిలి చింది. సబ్ జూనియర్ బాలికల విభాగంలో ప్రథమ కేరళ, ద్వితీయ తెలంగాణ, తృతీయ మధ్యప్రదేశ్ జట్లు నిలిచా యి. యూత్ పురుషుల విభాగంలో ప్రథ మ కేరళ, ద్వితీయ తెలంగాణ, తృతీయ మధ్యప్రదేశ్ జట్లు నిలిచా యి. యూత్ మహిళవిభాగంలో ప్రథమ కేరళ, ద్వితీ య తెలంగాణ, తృతీయ మధ్యప్రదేశ్ జట్లు నిలిచాయి.



సిర్పూర్ (టి) సరిహద్దులో..

# పెద్దపులి సంచారం

**ఒక్కసారిగా రోడ్డుపైకి రావడంతో భయాందోళనకు గురైన వ్యవసాయ కూలీలు, వాహనదారులు**



బెజ్జూర్, డిసెంబర్ 26 (ప్రభాత సమాచారం) మండలంలోని మహారాష్ట్ర సరిహద్దు ప్రాంతం అమృత్ గూడ గ్రామ సమీ పంలోని ప్రధాన రహదారిపై గురువారం పెద్దపులి కలకలం సృష్టించింది. పంట పొలాల నుంచి ఒక్కసారిగా ప్రధాన రహదారి పైకి రావడంతో వాహనదారులు భయాందోళనకు గురయ్యారు. సమీపంలో వ్యవసాయ పనులు చేసుకుంటున్న కూలీలు పెద్ద పులి కదలికలు ఉన్నది నిజమేనని తెలిపారు. మరికొంతమంది యువకులు పులి చిత్రాలు ఫోన్లో చిత్రీకరిం చారు. దీంతో ఈ ప్రాంతంలో రైతులు భయాందోళన గురవుతున్నారు.

# చివరి ఆయకట్టుకు సాగునీరు అందిస్తాం

**రైతులెవరూ ఆందోళన పడొద్దు - ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్**




కడెం, డిసెంబర్ 26 (ప్రభాత సమాచారం) రబీ పంటకు చివరి ఆయకట్టు వరకు సాగునీరు అందిస్తామని ఖానాపూర్ నియోజకవర్గ శాసనసభ్యులు వెడ్మ బొజ్జు పటేల్ పేర్కొన్నారు. గురువారం కడెం మం డల కేంద్రంలోని రైతు వేదిక భవనంలో ఖానాపూర్, కడెం, దస్తురాబాద్ జన్నారం రైతులతో రబీ సాగునీటి సరఫరాపై ఇరిగేషన్ శాఖ అధికారుల ఆధ్వర్యంలో నిర్వహించిన ముఖాముఖి కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ. రైతుల సంక్షే మమే రాష్ట్ర ప్రభుత్వ ధ్యేయమని పేర్కొన్నారు.

గత పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో కడెం ప్రాజెక్టు మరమ్మతులకు చిల్లిగ వ్వ ఇవ్వలేదని, దాని కారణంగా రైతులు తీవ్రంగా నష్టపోయారని తెలిపారు. రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం ఏర్పాటైన వెంటనే సీఎం రేవంత్ రెడ్డి, ఉపముఖ్య మంత్రి భట్టి విక్రమార్క, నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తం కుమార్ రెడ్డి, జిల్లా ఇంచార్జి మంత్రి సీతక్క ప్రత్యేక శ్రద్ధ చూపి కడెం ప్రాజెక్టు మరమ్మతు లకు రూ.9 కోట్ల 46 లక్షలు మంజూరు చేశారని, ఇప్పుడు ప్రాజెక్టు సురక్షితంగా ఉందని అన్నారు. ఖానాపూర్, కడం దస్తురాబాద్, జన్నారం రైతుల పంట సాగుకు నిరందించేందుకు చర్యలు తీసుకుంటున్నామ న్నారు. రైతుల గురించి ఆలోచించి ఏకైక పార్టీ కాంగ్రె స్ అని అన్నారు. జనవరి 5వ తేదీ నుండి నీటిని విడు దల చేస్తామని ప్రకటించారు. కొందరు ప్రభుత్వంపై బురద జల్లడానికి ప్రయత్నిస్తున్నారని, తప్పుడు సమాచారాన్ని ప్రజల్లో తీసుకెళ్తున్నారని, ప్రజలెవరు అలాంటి తప్పుడు మాటలను అపోహలను నమ్మకూడదని అన్నారు. ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ శాఖ అధికారులు, ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# భక్తజన సంద్రమైన బాసర క్షేత్రం



బాసర, డిసెంబర్ 26 (ప్రభాత సమాచారం) నిర్మల్ జిల్లా బాసర శ్రీ జ్ఞాన సరస్వతి అమ్మవారిని దర్శించుకునేందుకు భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. వరుసగా ప్రభుత్వ, ప్రైవేటు పాఠ శాలకు సెలవులు రావడంతో పాటు గురువారం సఫల ఏకాదశి శుభము హూర్తం ఉండడంతో భక్తులు అమ్మవారిని దర్శించుకునేందుకు క్యూ లైన్ లో బారులు తీరారు. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, మహారాష్ట్ర నుంచి వచ్చిన భక్తులు ముందుగా పవిత్ర గోదావరి నదిలో పుణ్యస్నానాలు, శివాల యంలో ప్రత్యేక పూజలు చేసి, అక్షరాభ్యాస మండపంలో తల్లిదండ్రులు తమ చిన్నారులకు ఆలయ అర్చకుల చేత అక్షరాభ్యాసం, కుంకుమార్చన పూజలు చేయించారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఆలయ కార్యనిర్వహణాధికారి నవీన్ కుమార్ ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. వేకువ జామున శ్రీ జ్ఞాన సరస్వతి, మహాలక్ష్మి, మహాకాళి అమ్మవార్లకు ఆలయ అర్చక వైదిక బృందం ఆధ్వర్యంలో ప్రత్యేక అభిషేకం, అర్చన, గణపతి, సరస్వతి మాత పారాయణం వంటి విశేష పూజలు నిర్వహించి భక్తులకు హారతి తీర్థ ప్రసాదాలను అందజేశారు. అమ్మవారి దర్శనానికి గంట సమయం పడుతున్నట్లు అధికారులు వెల్లడించారు.

# గంజాయి పట్టివేత : నలుగురిపై కేసు నమోదు



కన్నెపల్లి, డిసెంబర్ 26 (ప్రభాత సమాచారం) కన్నెపల్లి మండల కేంద్రంలోని టేకులపల్లి (టీ) రోడ్డు జంక్షన్ వద్ద 1100 గ్రాముల గంజాయిని పట్టుకొని నల గురిపై కేసు నమోదు చేసినట్లు కన్నెపల్లి ఎస్సై గంగారం తెలిపారు. గురువారం ఉదయం ఈస్గాం నుండి రేచినికి గంజాయి రవాణా జరుగుతుందని ముందస్తు సమాచారం మేరకు పోలీస్ సిబ్బందితో మాటు వేసి ద్విచక్ర వాహనంపై గంజాయి తరలిస్తున్న రాజు, శామీర్ బరాయి అనే ఇద్దరు వ్యక్తుల నుండి సుమారు 1100 గ్రాముల గంజాయిని పట్టుకొని వారి నుండి స్వాధీనం చేసుకున్నామని పట్టుబ డిన వారిని రిమాండ్ కి పంపించామని పరారి లో ఉన్న మరో ఇద్దరు వ్యక్తులపై కేసు నమోదు చేసి ద్విచక్ర వాహనాన్ని సీజ్ చేసినట్లు తెలిపారు.

# ఐటీడీఏ ఏపీఓ(జనరల్) భీంరావ్ మృతి

**నివాళులర్పించిన ఎమ్మెల్యేలు వెడ్మ బొజ్జు, కోవ లక్ష్మి**

వాంకిడి, డిసెంబర్ 26 (ప్రభాత సమాచారం)



ఐటీడీఏలో ఏపీఓ(జనరల్)గా పనిచేస్తున్న కనక భీమ్ రావు అనారోగ్యంతో గురు వారం మరణించారు. ఉట్నూర్ ఐటీడీ ఏలో పనిచేసిన ఆయన ఇటీవలే ఏటూరు నాగారంకు బదిలీ అయ్యారు. ఆయన అంత్యక్రియలు గురువారం అయన స్వగ్రామమైన వాంకిడి మండలంలోని బంబారా గ్రామంలో జరిగాయి. అంత్యక్రియల్లో ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్, ఆసిఫాబాద్ ఎమ్మెల్యే కోవ లక్ష్మితో పాటు అధికారులు, ప్రజాప్రతినిధులు హాజరై నివాళులు అర్పించారు.



# నిందితుడిని కఠినంగా శిక్షించాలి

**రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ సభ్యురాలు కుమ్ర ఈశ్వరి బాయి**

గుడిహత్నూర్, డిసెంబర్ 26 (ప్రభాత సమాచారం) మండల కేంద్రానికి చెందిన మైనర్ బాలికను అత్యాచారం చేసిన నిందితుడు చెట్ల పోశెట్టి కి కఠినంగా శిక్షించేలా చర్యలు చేపట్టాలని రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ సభ్యురాలు కుమ్ర ఈశ్వరి బాయి అన్నారు. గురు వారం బాధితురాలు ఇంటికి వెళ్లి బాలికను, బాలిక కుటుం బాన్ని పరామర్శించారు. బాలిక తల్లిదండ్రులతో మాట్లాడి నిందితుడికి కఠిన శిక్ష పడే విధంగా రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ నుంచి న్యాయం జరిగేలా చూస్తామని భరోసానిచ్చారు. బాధితురాలికి అన్ని విధాలుగా అండగా ఉండి అవసరమైన సహాయాన్ని అందిస్తామన్నారు. రాష్ట్ర ప్రభుత్వం మహిళల పట్ల దాడులు అత్యాచారాలు చేసేవారిపై కఠినంగా వ్యవహ రిస్తుందన్నారు. అనంతరం ఉట్నూర్ డి.ఎస్పి నాగేందర్‌తో ఫోన్లో ఈ ఘటనకు సంబంధించిన విషయాలను అడిగి తెలుసుకున్నారు. ఈ కేసు విషయంలో నిర్లక్ష్యం చేయొద్దని ఆమె అన్నారు. నిందితుడికి కఠిన శిక్ష పడేలా చూస్తామని ఆమెతో డీఎస్పీ అన్నారు.